

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 347 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మార్చి, 24, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఇందిరమ్మ రాజ్యంలో.. రైతుల గుండెల్లో గునపం..

### కేటీఆర్ ట్వీట్...

నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు

అధికారం కోసం అక్షరాలా 420 అబద్దపు హామీలిచ్చిందని విమర్శ

మిస్టర్ రాహుల్ గాంధీ.. తెలంగాణసే మాఫీ మాంగో అంటూ ఫైర్

హైదరాబాద్,మార్చి, 22,తెలంగాణ పత్రిక : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చామని కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ ఇదే ఇందిరమ్మ రాజ్యం రైతుల గుండెల్లో గునపం దింపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి రావడం కోసం అక్షరాలా 420 అబద్ధపు హామీలిచ్చారని మండిపడ్డారు. ఈమేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.



రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అసెంబ్లీలో చేసిన ప్రకటనపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. నాడు రూ. 2 లక్షలు దాటినా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడేమో రూ.2 లక్షలు దాటితే మాఫీ లేదంటున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలు ఇచ్చినందుకు 'మిస్టర్ రాహుల్ గాంధీ, మాఫీమాంగో తెలంగాణసే' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. అధికారం కోసం అందరికీ రుణమాఫీ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక కొందరికే రుణమాఫీ అని మాట మార్చారని కేటీఆర్ విమర్శించారు. చట్టసభల సాక్షిగా వరంగల్ డిక్లరేషన్ కు కాంగ్రెస్ తూట్లు పొడిచిందని అన్నారు.

## ఉగాది నుంచి సన్న బియ్యం..!

### రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్, ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ - ఉగాది నాడు శ్రీకారం



హైదరాబాద్, మార్చి,22,తెలంగాణ పత్రిక : రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి 30న ఉగాది రోజు నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని ప్రకటించింది. ఈ విషయాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మార్చి 30న హుజుర్ నగర్ లో సన్నబియ్యం పంపిణీ సీఎం చేతుల మీదుగా జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి రేషన్ కార్డుదారులకు 6 కేజీలు సన్న బియ్యం అందిస్తామని ప్రకటించారు. తెలంగాణలో 84 శాతం మందికి సన్న బియ్యం అందుతాయని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష



భద్రాచలం,మార్చి, 22,తెలంగాణ పత్రిక: దక్షిణఅయోధ్య అయిన భద్రాచలంలో సీతారాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తితో వీక్షిస్తారని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని,ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానికఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్లపై మహబూబాబాద్ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,ఐటీడీఏ పీవోరాహుల్తో కలిసిసమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్అండ్బి,విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు.

## తెలంగాణ స్పీకర్ కు సుప్రీం నోటీసులు

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..

కాంగ్రెస్ లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు

స్పీకర్ స్పందించడంలేదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

హైదరాబాద్, మార్చి,22,తెలంగాణ పత్రిక : తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది.



ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### హైకోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్!

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా టి. ప్రభాకర్ రావు

తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్,మార్చి,22,తెలంగాణ పత్రిక: తెలంగాణలో సంచలనం సృష్టిం చిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుడు టి. ప్రభాకర్ రావు హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ప్రస్తుతం తాను లంగ్ ఇన్ఫెక్షన్, క్యాన్సర్తో బాధపడుతున్నాని, చికిత్స కోసం అమెరికాకు వచ్చినట్లు పిటిషన్లో పేర్కొన్నారు. ఈ కేసులో తనను నిందితుడిగా చేర్చడానికి ముందే అమెరికాకు వచ్చినట్లు తెలిపారు. తనకు వ్యతిరేకంగా ఒక్క ఆధారం కూడా లేదని వెల్లడించారు. అసలు విషయం తెలుసుకోకుండా నేరుగా తనపై నిందితుడిగా ముద్ర వేయడం కరెక్ట్ కాదన్నారు. కాగా, గతేడాది మార్చి 10న ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన విషయం తెలిసిందే.

## అమెరికాలో ఘోరం..

### భారత్‌కు చెందిన తండ్రీకూతుళ్లను తుపాకీతో కాల్చి చంపిన దుండగుడు..!

### ఆలస్యంగా వెలుగులోకి ఘటన..

అమెరికాలో ఘోరం జరిగింది. డిపార్ట్మెంటల్ స్టోర్‌లో భారత్‌కు చెందిన తండ్రీకూతుళ్లను ఓ దుండగుడు తుపాకీతో కాల్చి చంపేశాడు. వర్జీనియాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని అకోమాక్ కౌంటీలో డిపార్ట్మెంటల్ స్టోర్‌లోకి గన్‌తో చొరబడిన దుండగుడు.. విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో గుజరాత్‌కు చెందిన ప్రదీప్ పటేల్ (56), ఆయన కుమార్తె ఊర్మి (24) తీవ్రంగా గాయపడ్డారు. ప్రదీప్ ఘటనాస్థలిలోనే మృతిచెందగా.. తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఊర్మి చనిపోయినట్టు పోలీసులు వెల్లడించారు. నిందితుడు జార్జ్ ఫ్రేజియర్ డెవాన్ వార్టన్ (44)ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.గురువారం ఉదయం మద్యం కొనుగోలు చేసేందుకు డిపార్ట్మెంటల్ స్టోర్‌కు వెళ్లిన నిందితుడు.. ముందురోజు రాత్రి త్వరగా ఎందుకు మూసేశారని ప్రశ్నించాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న తుపాకీతో ప్రదీప్ పటేల్, ఊర్మిపై కాల్పులకు తెగబడ్డాడు. గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాకు చెందిన ప్రదీప్ పటేల్.. తన భార్య హన్స్‌బెన్, కుమార్తె ఊర్మితో కలిసి ఆరేళ్ల కిందట అమెరికాకు వెళ్లారు.

## క్షిణాది పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారు

## స్టాలిన్ పై బీజేపీ లక్ష్మణ్ ఫైర్

### - ప్రాంతీయత పేరుతో స్టాలిన్ కుట్రలు చేస్తున్నారన్న లక్ష్మణ్



హైదరాబాద్, మార్చి,22,తెలంగాణ పత్రిక : కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇదే అంశంపై స్టాలిన్ అధ్యక్షతన నిన్న చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీకి పలువురు సీఎంలు, కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ... ప్రస్తుత జనాభా ప్రాతిపదికన లోక్ సభ నియోజకవర్గాల పున ర్విభజన జరిగితే... సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్టాలిన్ పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దక్షిణాది రాష్ట్రాల పేరుతో స్టాలిన్ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ కేంద్రంలోని బీజేపీని విమర్శిస్తున్నారని... ప్రాంతీయత పేరుతో కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కూడా లక్ష్మణ్ మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనాలను సాధించేందుకు యత్నిస్తున్నాయని విమర్శించారు.

## పారిశ్రామిక వాడలో విషాదం

### చెత్త ఎత్తుతుండగా పేలుడు కుషాయిగూడలో కార్మికుడు మృతి..

హైదరాబాద్, మార్చి,22,తెలంగాణ పత్రిక : మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుషాయిగూడ పారిశ్రామిక వాడలో విషాదం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం చెత్త కుప్పలో పేలుడు సంభవించింది. ఓ కార్మికుడు ట్రాక్టర్ లోకి చెత్త ఎత్తుతుండగా



అకస్మాత్తుగా పేలుడు జరిగింది. ఈ ఘటనలో సాదక్ నాగరాజు అనే కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు. రోడ్డు పక్కనే చోటుచేసుకున్న ఈ ఘటనతో పాదాచారులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. నాగరాజు మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో పేలుడుకు కారణం కెమికల్స్ అని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## యూట్యూబర్ సన్నీ యాదవ్‌పై.. లుక్ అవుట్ నోటీసు..

- సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 5న కేసు నమోదు
- తాజాగా లుక్ అవుట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు
- ముందస్తు బెయిలు కోసం కోర్టును ఆశ్రయంచిన సన్నీ యాదవ్..!



హైదరాబాద్, మార్చి,22,తెలంగాణ పత్రిక : యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్ సన్నీ యాదవ్‌పై సూర్యాపేట పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. బైక్ రైడర్ అయిన సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. జిల్లాలోని నూతన్‌కల్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 5న అతడిపై కేసు నమోదైంది. ప్రస్తుతం అతడు విదేశాల్లో ఉన్నాడు. సన్నీ యాదవ్ వాఘా సరిహద్దు మీదుగా పాకిస్థాన్ దాటి వెళ్లినట్టు అనుమానిస్తున్న పోలీసులు ఈ నోటీసులు జారీచేశారు. లుక్ అవుట్ నోటీసులు జారీ కావడంతో అతడు ఇండియాలో అడుగుపెట్టగానే ఇమిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేయనున్నారు. సన్నీ యాదవ్ తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. అవి చూసిన యువత బెట్టింగ్‌లకు అలవాటుపడి ఆర్థికంగా నష్టపోయినట్టు ఆరోపణలున్నాయి. అంతేకాదు, ఈ ప్రమోషన్ల ద్వారా అతడు బాగానే సంపాదించినట్టు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరాటంతో ఇప్పటికే పలువురు సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. తనపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ముందస్తు బెయిలు కోసం సన్నీ యాదవ్ తన లాయర్ల ద్వారా కోర్టును ఆశ్రయించినట్టు తెలిసింది. మరోవైపు, పోలీసులు మాత్రం అతడి కోసం గాలిస్తూనే ఉన్నారు.

## నెత్తురోడ్డిన.. 12లో.. రహదారి...

### వేర్వేరు ప్రమాదాలలో ముగ్గురు మృతి...



## ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, మార్చి 23,(తెలంగాణ ప్రతిక):మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుని ఆదివారం కుకునూరుపల్లి మండల బీజేపీ నాయకులు కలిశారు. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ నాయకులు రెడ్డమైన లింగం, కోరే సంతోష్, బోయిని కనకయ్య, మంద రాజు, హరీష్ పంతులు, ఎలగారి అంజి, కొంతం చంద్రం, నరేందర్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



గజ్వేల్ టౌన్, మార్చి 23, (తెలంగాణ ప్రతిక):ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని ఏడవ వార్డు బీజేపీ బూత్ మెంబర్ కాళ్ల సాయికుమార్, చిక్కుడు ప్రసాద్, ఆదివారం రఘునందన్ రావు నివాసానికి వెళ్లి, శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సి వసతి గృహములో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



తెలంగాణ పత్రిక మార్చ్ 23రాయికోడ్ మండల కేంద్రములో గల ఎస్సి వసతి గృహములో విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా చిత్రపటానికి వార్డెన్ కృష్ణ వంశీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తరువాత ట్యూటర్ శివశంకర్ భగత్ సింగ్ యొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది.విద్యార్థులు సిద్దార్థ్, సాత్విక్ దేశ భక్తి గేయలు పడటం జరిగింది.ఈ కార్యక్రమం లో శివాజీ యువజన సంఘము సభ్యులు నర్సిములు,మహేష్,రవి కుమార్,బీజేపీ నాయకుడు సందీప్ గౌడ్,నవీన్ ట్యూటర్ పండు,హాస్టల్ సిబ్బంది నర్సమ్మ, పుష్మమ్మ, మొగులయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మాణాలకు భూమి పూజ చేసిన హరీశ్ రావు....



సిద్దిపేట, మార్చి 23 (తెలంగాణ ప్రతిక):సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఉన్న అమర వీరుల స్థూపం, గ్రామ స్వాగత తోరణం నిర్మాణ పనులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్, సిద్దిపేట, ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో తోర్నాల గ్రామ చౌరస్తాలో ఉన్న నిర్మాణాలను తొలగించారని చెప్పారు. దీంతో రోడ్డు పక్కన కొత్తగా అమర వీరుల స్థూపాన్ని నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి స్వాగతం తోరణం నిర్మించాలనే గ్రామ ప్రజల కోరిక మేరకు ఆ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ రెండు నిర్మాణాలతో గ్రామానికి కొత్త కళ రాబోతుందని చెప్పారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన ప్రసాద్ కు సాయం చేసిన రవీందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మార్చి 23 :రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్ధిపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఇండియా అకాడమీలో మౌంటెన్ బై సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయిలో ఎంపికై ఈనెల 28, 29 తేదీలలో హర్యానా వెళ్తుండగా ఆదివారం తన వంతు 3000 రూపాయలు ఎన్.ఎస్. యు.ఐ. జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ నాయక్ ఆర్థిక సాయం చేసే అభినందించారు.ఈ కార్యక్రమంలో భూక్యా గణేష్ నాయక్,భూక్యా వినోద్ నాయక్,భూక్యా ప్రవీణ్ నాయక్,శివ కుమార్ కుమార్ తదితరులు పాల్గున్నారు.



# తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేయటాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయండి



## పూల. రవీందర్. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 23 (తెలంగాణ ప్రతిక):కొత్తగూడెం నియోజకవర్గం హెడ్ ఆఫీస్ వద్ద గల మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టాన్ని చేసి సంకలు గుద్దుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి ఇది మీ అధికార బలం, ఆర్థిక బలం ముందు మేము పేద,అధికారం లేని మాలలుగా ఓడిపోయాం ఏమోగానీ మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది మేము న్యాయపోరాటానికి సిద్ధం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నైజం ఎలా ఉందంటే మొగుడు సొమ్ముతిని మంది పాటలు పాడే అనే చందంగా ఉంది. తెలంగాణలో కష్టపడి చెమటోడ్చి మాలలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే మాలల మోసం చేస్తూ మాదిగలకు ప్రాధాన్యత ఇస్తూ మాదిగలు చేయబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి కుర్చీ నాకు వచ్చిందని చెప్పడం విడ్డూరం. ఒకవైపు మందకృష్ణ మాదిగ బాహాటంగానే బిజెపికి ఓటు వేయండి మాదిగ సోదరులారా అని చెబుతుంటే ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెవులు వినపడటం లేదా, తెలంగాణలో ఉన్న మాల ఎమ్మెల్యేలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాజీనామాలు చేయాలి. లోపాయి కార ఒప్పందాలతో మీరు కొట్టినట్టు చేయండి మేము ఏడ్చినట్టు చేస్తామని చందంగా నటిస్తూ తల్లిపాలు తాగి రొమ్ము పిసుకుతున్నట్టు నాటకాలు చేయకండి మిమ్మల్ని తెలంగాణ మాల సామాజిక వర్గం నిశితంగా పరిశీలిస్తుంది. రాజ్యాంగం మనకు ఇచ్చిన పదునైన ఆయుధం ఓటు అనే దెబ్బతో రానున్న కాలంలో మాల సామాజిక వర్గాన్ని నమ్మించి నయవంచనకు గురి చేసినటువంటి వారిని ఎవరిని కూడా వదిలిపెట్టం. సోమవారం అనగా ది. 24.03.25 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేసినందుకుగాను నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గ మాల సోదర సోదరీమణులు యువత విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొప్పరి.నవతన్, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు పగిడిపల్లి శ్రీకాంత్ జనరల్ సెక్రెటరీ పి.ఎన్. మూర్తి, సరేలే ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన తెలంగాణ పత్రిక ప్రతినిది తోటి మిత్రులు

### - సుఖదేవ్ థాఫర్, భగత్ సింగ్, శివరాం రాజగురుల వర్ధంతి సందర్భంగా



అందోల్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక మర్చి23:- జోగిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదానం కార్యక్రమం లో తెలంగాణ పత్రిక పత్రిక ప్రతినీది గౌసోద్దీన్ తో పాటు పత్రిక మిత్రుని స్నేహితులు రాజు లక్ష్మణ్, మాణిక్యం, వెంకటేశం, చంద్రయ్య పాల్గొన్నారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టేనని, అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఉన్నతమైందని జోగిపేట ఎస్ ఐ పాండు చెప్పుకొచ్చారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు సుమారుగా 100 మందికి పైనే రక్తదానం చేసినట్టు ఎస్ ఐ పాండు అన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేస్తామని ఎస్ఐ పాండు చెప్పుకొచ్చారు.ఒకవేళ రక్తదానం చేసిన వారికి మూడు నెలల లోపు ఎప్పుడైనా అత్యంత పరిస్థితిలో రక్తం అవసరమైతే ఈ సర్టిఫికెట్ చూపించి వారికి కావాల్సిన రక్తాన్ని తీసుకోవచ్చు అని ఎస్ ఐ పాండు చెప్పుకోవచ్చు.

## వైభవంగా విశ్వావసు నామ

# సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

కొండపాక, మార్చి 23, (తెలంగాణ ప్రతిక): సిద్దిపేట జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గాయత్రీ మాత విశ్వకర్మ దేవాలయంలో విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యులు రచించిన స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ మహోత్సవము ఆదివారం వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శి భూర్గోజు భాలబ్రహ్మము మాజీ సర్పంచ్ పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. పంచాంగంలో సమాజానికి ప్రజలకు పురోహితులకు ఉపయోగపడే ఎన్నో ముఖ్య విషయాలు పొందుపరిచి పంచాంగాన్ని అందించినందుకు రాళ్ల బండి లంకేశ్వరా చారికి అభినందనలు తెలిపారు. విశ్వావసునామ సంవత్సరము శ్రీ గాయత్రీ మాత దివ్యమంగళ ఆశీస్సులతో అందరూ విశ్వాసముగా ఉండి విజయవంతులై ధన, ధాన్య, ఆరోగ్యంగా ఉంటారని భగవంతుని కోరుకుంటూ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులిచ్చి కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీలో విశ్వబ్రాహ్మణులకు ప్రాతినిథ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట ప్రభాకర్ ఆచారి, ఉపాధ్యక్షులు పందోట విష్ణుమూర్తి ఆచార్యులు, కర్ణకంటి బ్రహ్మానందం చారి, రాఘవాచార్యులు, దయాకరచారి, జిల్లా కార్యదర్శి పానుగంటి తిరుపతయ్య చారి, కొన్నోజు నరసింహాచారి, బాసన్నల్లె శ్రీనివాస్ చారి, వెంకటేశంచారి, అంజనాచారి, చుంచ్చన్న కోట నరసింహ చారి, సురేష్ చారి, నాగరాజు చారి, నాగరాజు ఆచార్యులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి...

# మహిళా రైతులు మాత్రమే అర్హులు

### -మండల వ్యవసాయ అధికారి బి.గీత

నంగునూరు, మార్చి 23(తెలంగాణ ప్రతిక):వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎంఏఎం పథకం కింద 50 శాతం రాయతీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు(భూమి మహిళల పేరు మీద పట్టా ఉండాలి) దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల వ్యవసాయాధికారి బి. గీత తెలిపారు. ట్రాక్టర్ సంబంధిత పనిముట్ల కోసం ట్రాక్టర్ కల్గిన రైతులు(ట్రాక్టర్ ఆర్సీ మహిళ పేరు మీద కానీ భర్త పేరు మీద కానీ ఉండాలి) మాత్రమే అర్హులని తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, మౌల్డ్ బోర్డ్ నాగళ్ళు /కల్టీవేటర్లు/కేజ్ వీళ్ళు/డిస్క్ హారో, సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాటరీ పవర్ స్ప్రేయర్ కు రూ.1,000లు, పవర్ స్ప్రేయర్ కు రూ.9వేలు, మౌల్డ్ బోర్డ్ నాగళ్ళు /కల్టీవేటర్లు/కేజ్ వీళ్ళు/డిస్క్ హారో పనిముట్లుకు రూ.19,318లు రాయితీ లభిస్తుందన్నారు. నంగునూరు మండలానికి ఎనిమిది బ్యాటరీ స్ప్రేయర్లు మంజూరు కాగా, వీటిలో రెండు ఎస్సీలకు, ఒకటి ఎస్టీలకు, అయిదు జనరల్ కేటగిరికి చెందిన రైతులకు కేటాయించినట్లు చెప్పారు. పవర్ స్ప్రేయర్లు ఎనిమిదింటికి రెండు ఎస్సీ లకు, ఒకటి ఎస్టీలకు, ఐదు జనరల్ కేటగిరీకి చెందిన రైతులకు కేటాయించారని తెలిపారు. మౌల్డ్ బోర్డ్ నాగళ్ళు /కల్టీవేటర్లు/కేజ్ వీళ్ళు/డిస్క్ హారో పరికరాలు ఐదు యూనిట్లు మంజూరు కాగా, ఒక యూనిట్ ను ఎస్ టి కేటగిరీకి, నాలుగు యూనిట్లను జనరల్ కేటగిరీకి చెందిన రైతులకు కేటాయించినట్లు తెలియజేశారు. ఈ పరికరాలను క్లస్టర్ కు ఒక యూనిట్ చొప్పున మంజూరు చేస్తారని తెలిపారు. పరికరాలు కావలసిన మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు పత్రమును నింపి, దరఖాస్తు పత్రంతో పాటువ్యవసాయ భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సీ(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు) జతచేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎంపీ రఘునందనరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ బీజేపీ నాయకులు



గజ్వేల్ టౌన్, మార్చి 23,(తెలంగాణ ప్రతిక):మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా ఆదివారం గౌ చ్చిబౌలిలోని ఆయన నివాసంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మన్నేం శశిధర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ పట్టణ సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహ ముదిరాజ్, మంద వెంకట్, హరి కుమార్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను తలపిస్తున్న చేర్యాల రహదారులు



చేర్యాల, మార్చి 23, (తెలంగాణ ప్రతిక):చేర్యాల మండల కేంద్రంలో కొద్దిపాటి వర్షానికి రహదారులపై పెద్ద ఎత్తున నీరు చేరి చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత కొన్ని నెలలుగా పట్టణంలో రోడ్ల పరిస్థితి దీనావస్థకు చేరుకున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రోడ్లపై ప్రయాణించే వాహన చోదకులు, పాదచారులు భయపడాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి. అంతేకాకుండా నిత్యం రద్దీగా ఉండే అంగడి బజార్లో గుంతలు ఏర్పడడంతో నీరు నిలిచి ఉండడం వల్ల వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రోడ్లు పూర్తిగా గుంతలుగా మారడంతో వచ్చిపోయే వాహణాలకు ప్రాణ సంకటంగా మారింది. ఇప్పటికే గుంతలమయమైన రోడ్లపై పలువురు వాహన చోదకులు ప్రమాదాల బారిన పడటం విధితమే. గుంతలమయమైన రోడ్ల పరిస్థితిపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలోని రోడ్లపై ఉన్న గుంతలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసిన ఎంపీ రఘునందన్ రావు



కుకునూరుపల్లి, మార్చి23, (తెలంగాణ ప్రతిక):మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా కుకునూరుపల్లి మండల స్థాయి “టాలెంట్ టెస్ట్” పరీక్షలు బీజేపీ, ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆయన నివాసంలో శాలువాతో సన్మానం చేశారు. అనంతరం సర్టిఫికెట్, మెమొంటోలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి, గజ్వేల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు సదానంద్ గౌడ్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల బీజేపీ కోశాధికారి మల్లిపెద్ది రమేష్, ప్రథమ బహుమతులు హరిప్రియరెడ్డి, ఐశ్వర్య, లోకేష్, అవంతి, ప్రవళిక, పల్లవి ద్వితీయ బహుమతులు క్రాంతి కుమార్, నిఖిల్, వర్ష, శరణ్య, సాయి మనస్విక, రాజేష్ చారి విద్యార్థులు అందుకున్నారు. చిన్నరాజుగారి రాజయ్య, కాగిత బాలనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశ్వీర్వదించిన మాజీ మంత్రి హరీశ్ రావు

నంగునూరు, మార్చి 23(తెలంగాణ ప్రతిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల సీనియర్ విలేకరి సొప్పరి రాములు -మంజుల రెండో కుమారుడు హరిచరణ్ -కృష్ణవేణిల వివాహం ఇటీవలే జరిగిన విషయం తెలిసిందే. ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విలేకరి ఇంటికి వెళ్ళి వధువరులను ఆశ్వీర్వదించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేలేటి రాధాక్రిష్ణ శర్మ, కొండం సంపత్ రెడ్డి, పాల సాయి రాం, గుండు భూపేష్, నంగునూరు పీఏసీఎస్ సొసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మాజీ కౌన్సిలర్లు బర్ల మల్లిఖార్జున్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మత విద్వేష దాడులకు ప్రతిఘటన

సంఘ పరివార్ రాజకీయ వ్యవస్థలోకి అంతకంతకూ ఎక్కువగా మతతత్వ విషాన్ని ఎక్కిస్తున్నది. సామాన్య జనంలో, అధికార యంత్రాంగంలో పెరుగుతున్న దాని మద్దతుదారులు ముస్లింలపై లెక్కలేనన్ని దాడులకు కారణమవుతున్నారు. ఈ దాడులకు పిల్లలు, శిశువులు కూడా లక్ష్యాలుగా మారు తున్నారని ఇటీవలి ఘటనలు వెల్లడించడం మరీ విషాదకరం. మహారాష్ట్ర సింధుర్గ్ జిల్లాలో చిన్న పట్టణం మాల్వన్‌లో పదిహేనేళ్ల వయసుగల ఒక ముస్లిం కుర్రాణ్ని పోలీసులు నిర్బంధించారు. అతని తల్లిదండ్రులను కూడా అరెస్టు చేశారు. వారికి వున్న చిన్న షాపును మునిసిపల్ కార్పొరేషన్ ఫిబ్రవరి 25న నేలమట్టం చేసింది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్.ఐ.ఆర్ దీనంతటికి ఆధారమైంది. తాను ఆ బాలుని ఇంటి ముందు నుంచి పోతుండగా ఆ అబ్బాయి భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ తిలకిస్తూన్న సమయంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు వినిపించాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాడూ బొంగరం లేని ఈ ఫిర్యాదు ఎలాంటిదో తెలిసి కూడా ఎలాంటి దర్యాప్తు జరపకుండానే పోలీసులు ఆ బాలుడి ఇంటికి వచ్చారు. భయంతో హడలిపోయిన ఆ అబ్బాయిని బలవంతంగా లాక్కుపోయారు. అతని తల్లిదండ్రులను జైలుకు పంపేసి అతన్ని మాత్రం పరిశీలన గృహానికి చేర్చారు. భారతీయ న్యాయ సంహిత 196వ సెక్షన్ (అంటే మతం ప్రాతిపదికగా వివిధ తరగతుల మధ్య శతృత్వం సృష్టించడం), సెక్షన్ 1973(5) (జాతీయ సమైక్యతకు హాని చేసే ఆరోపణలు, నిర్ధారణలు చేయడం), సెక్షన్ 3(5) (ఒక పథకం ప్రకారం వేర్వేరు వ్యక్తులు అనేకమంది కలిసి చర్యలు చేపట్టడం) కింద వారిపై ఆరోపణలు చేశారు. మైనార్టీలకు వ్యతిరేకంగా సిగ్గుచేటైన రీతిలో పద్ధతి ప్రకారం నిరంతరాయంగా బనాయించబడుతున్న కేసులు ఇవే. నిజానికి వీటికి అసలైన కారకులుగా వున్న హిందూత్వ విద్వేష ప్రచారకులను మాత్రం యథేచ్ఛగా వదిలివేస్తున్నారు. ఆ మరుసటి రోజున కొంతమంది మోటారు సైకిల్ ప్రదర్శన జరిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ కుటుంబాన్ని%ొ% వుంటున్న చోటు నుంచి తరిమేయాలని వారు కోరారు. అదేరోజు వారి తుక్కు కొనుగోలు దుకాణాన్ని ధ్వంసం చేశారు. ఆ తల్లిదండ్రులకు బెయిల్ రాగా ఆ పిల్లవాడిని మామయ్యకు అప్పగించారు. అయితే వారి కష్టాలు అంతటితో ముగియలేదు. వారికి అసలే జీవనోపాధి లేకుండా పోయింది. వారి పిల్లాడు భయోత్పాతంతో హడలిపోయి నోరు తెరచి మాట్లాడటానికే జంకుతున్నాడు. కాగా ఈ ఘటన నుంచి సాధ్యమైనంత రాజకీయ లబ్ధి పొందడాని స్థానిక బిజెపి ఎం.ఎల్.ఎ నిలేష్ రాణే ప్రయత్నిస్తున్నారు. ఆ బాలుడి తండ్రి అత్యంత అనుమానా స్పదమైన వ్యక్తి అనీ, ఆ జిహాదీని జిల్లా నుంచి పంపించేయడానికి తను చేయగలిగిందంతా చేస్తానని చిందులు తొక్కుతున్నారు. చిన్న పిల్లలు విషపూరితమైన మతదాడులకు బలవుతున్నారనేది ఒకటైతే అతన్ని అరెస్టు చేసిన పోలీసులు అమానుషంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. మునిసిపల్ అధికారులు అతని తండ్రి దుకాణాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ముందుగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోకుండా బుల్డోజర్లు వాడరాదనే సుప్రీంకోర్టు తాజా తీర్పును కూడా తోసి రాజని ఈ విధ్వంసానికి పాల్పడ్డారు. మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్ఠా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ మరురోజు ఇరు మతాలకూ చెందిన అనేకమంది గ్రామస్తులు దీనిపై ఎస్.పి కార్యాలయం ముందు ప్రదర్శన జరపగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. ఆ జిహాదీని జిల్లా నుంచి పంపించేయడానికి తను చేయగలిగిందంతా చేస్తానని చిందులు తొక్కుతున్నారు. చిన్న పిల్లలు విషపూరితమైన మతదాడులకు బలవుతున్నారనేది ఒకటైతే అతన్ని అరెస్టు చేసిన పోలీసులు అమానుషంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. మునిసిపల్ అధికారులు అతని తండ్రి దుకాణాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ముందుగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోకుండా బుల్డోజర్లు వాడరాదనే సుప్రీంకోర్టు తాజా తీర్పును కూడా తోసి రాజని ఈ విధ్వంసానికి పాల్పడ్డారు. మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్ఠా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు. మతతత్వ విద్వేషంతో పోలీసు సిబ్బంది అమ్మ చేతుల్లోని అమాయక కసికందుపై అమానుషమైన నేరానికి పాల్పడ్డం ఓ ప్రమాదకర సంకేతం. సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్, రాష్ట్ర కార్యదర్శి కిషన్ పరీఖ్‌ల నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం మార్చి 4న అల్వార్‌లో ఆ కుటుంబాన్ని సందర్శించి పోలీసులు ఘోర నేరానికి పాల్పడినట్టు ధృవీకరించింది. అపరాధులైన పోలీసులపైవెంటనే చర్య తీసుకోవాలనీ, హత్యానేరం నమోదు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం సుప్రీంకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడానికి సిద్ధపడటం, మహిళలు, శిశువులపై పోలీసు సిబ్బంది నేరాలకు పాల్పడటం జరుగుతున్న వేళ వారికి వ్యతిరేకంగా ప్రజల నిరసన ప్రజ్వరిల్లాల్సిన అవసరముంది. సంఘ పరివార్ తీసుకొస్తున్న ఈ విభజన రాజకీయాలను గట్టిగా తిప్పికొట్టవలసిన అవసరం ఎప్పటికంటే ఇప్పుడు మరింత తక్షణావసరంగా ముందుకొస్తున్నది. అల్వార్ అమానుషం నేపథ్యంలో ఆ అభాగ్య ముస్లిం కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రజాస్వామిక శక్తులన్నీ ఒక్కుమ్మడిగా కదలవలసి వుంది.

# మొదటి అడుగుతోనే జీవితం ప్రారంభం

-ఉద్యోగం పెద్దదా చిన్నదా అనే అనుమానం వద్దు. -కష్టపడితే విజయం ఖాయం. -ఫాక్స్ కాన్ కంపెనీ ప్రపంచంలోనే ఉత్తమ కంపెనీ. - సిద్దిపేట ఆడబిడ్డలకు 4,000 ఉద్యోగాలు - కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది ఏడు వేల ఉద్యోగాలే - బీఆర్ఎస్ ప్రభుత్వంలో 1,62,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం - మహిళల జాబ్ మేళాలో హరీశ్ రావు కామెంట్



సిద్దిపేట, మార్చి 23(తెలంగాణ పత్రిక): " ఎవరికయినా సరే మొదటి అడుగుతోనే జీవితం ప్రారంభమవుతుంది. ఉద్యోగం పెద్దదా చిన్నదా... ఈ ఉద్యోగం కోసం హైదరాబాద్ దాక వెళ్లాలా అనే అనుమానాల నుంచి బయటకు రావాలి. అనుభవంతో చెబుతున్నా. ఎన్నో విజయ గాథలు విని చూసి మాట్లాడుతున్నా. ఇంట్లో నుంచి అడుగు బయటకు పెట్టి కష్టపడిన వారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారు. సమాజంలో విజయం సాధించిన వారు ఎవరైనా సరే ఇంట్లో నుండి అడుగు బయటపెట్టి జీవితాన్ని ప్రారంభించిన వారే" నని మాజీ



మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో నిర్వహించిన మహిళల జాబు మేళాలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ "ఇంట్లో ఉంటే పోటీ ప్రపంచాన్ని అర్థం చేసుకోలేం. ఇల్లు దాటి బయటకు వచ్చినప్పుడు ఎదగాలి పైకి రావాలనే పట్టుదల పెరుగుతుంది" అని చెప్పారు. "ఫాక్స్ కాన్ కంపెనీ మన దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఉత్తమ కంపెనీ. ఈ కంపెనీలో పనిచేసే వారందరూ మహిళలే. మహిళలకు రక్షణ ఉంటుంది. ఉద్యోగ భద్రత ఉంటుంది. భోజనం ఉంటుంది. మంచి కంపెనీలో ఉద్యోగం ఉంటుంది"అని తెలిపారు "కొన్ని రోజులు ఫాక్స్ కాన్ కంపెనీలో పని చేసిన తర్వాత అక్కడ వచ్చిన అనుభవంతో మళ్లీ మీరు ఇంకొక అడుగు ముందుకు వేస్తారు. మీరు జీవితంలో ఎదుగుతారు" అని చెప్పారు. "పని చేసుకుంటూ దూర విద్యా విధానంలో ఉన్నత చదువులు చదువుకోవచ్చు. పోటీ పరీక్షలు రాసుకోవచ్చు"అని వివరించారు. "మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటున్నా"నని చెప్పారు. "గృహ హింస, భర్త, అత్తామామలతో ఇబ్బంది అని ఇలాంటి వార్తలు వింటుంటాం. ఆర్థికంగా మీ కాళ్ళ మీద నిలుచున్నప్పుడు సమస్యలను ఎదిరించి పరిష్కరిస్తారు. ప్రశ్నించగలుగుతారా"ని అన్నారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోవాలనుకున్నా చదువుకోలేని వారు మీలో ఉంటారు. ఉద్యోగం చేస్తూ మీరు చదువుకోవచ్చు. మీ కాళ్ళపై మీరు నిలబడవచ్చు. ఉద్యోగం ఎలాంటిదైనా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. "ఫాక్స్ కాన్ కంపెనీలో 4,000 ఉద్యోగాలు ఉన్నాయి. రాష్ట్రంలో చాలామంది పోటీ పడుతున్నారు. సిద్దిపేట యువతకు అవకాశం కల్పించాలని వారిని అభ్యర్థించి తీసుకొని వచ్చాను. సిద్దిపేట యువత ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకొని అంది పుచ్చు కుంటారని ఆశిస్తున్నా. ఫాక్స్ కాన్ కంపెనీలో ఉన్న 4000 ఉద్యోగాలు మహిళలకే ఇస్తున్నారు" అని వివరించారు. గతంలో సిద్దిపేటలో ఉద్యోగాల కోసం శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ శిక్షణలో శిక్షణ పొందిన యువతలో 250 మంది కానిస్టేబుళ్ళుగా, 600 మంది డీఎస్సీకి ఎంపకయ్యారు. గ్రూప్ పరీక్షల్లో 33 మంది ఉద్యోగం పొందారని తెలిపారు. "సిద్దిపేటలో ఒక అమ్మాయి వాళ్ళ తండ్రి తోపుడు బండి మీద ఉల్లిగడ్డలు అమ్ముతారు. సిద్దిపేటలో ఉచితంగా ఇచ్చిన శిక్షణలో అమ్మాయికి కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. మళ్ళీ తిరిగి కష్టపడి పోటీ పరీక్షలు రాసి ఎస్సైగా ఎంపిక అయింది. మేము పేద వాళ్ళం అవకాశాలను అంది పుచ్చుకోలేం అని ఆగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి ఆ అమ్మాయి ఎస్సై సాధించి వారి కుటుంబ గౌరవాన్ని పెంచింది. మీకు మీరు తక్కువ అంచనా వేసుకోవద్దు . మీలోనూ శక్తి, సామర్థ్యాలు ఉంటాయి. ఆ శక్తి సామర్థ్యాలు బయటకు రావాలంటే మీరు బయటకు రావాలి. మీ కాళ్ళపై మీరు నిలబడాలి" అని వివరించారు. "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి15 నెలలు గడుస్తున్నా 7,000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు. "ఇప్పటి వరకు 57,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెట్టి ఎంపిక చేసిన 50,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1,62,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది" అని లెక్కలు చెప్పారు "అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి రూ.రెండు లక్షల పైన రుణ మాఫీ చేసేది లేదు అని తేల్చి చెప్పారు. రుణమాఫీ లేదు. రైతు భరోసా లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ అందుత లేదు. తులం



బంగారం ఇస్తలేరు. ఎనుముల రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే ఎగవేతలు తప్ప ప్రజలకేమి మిగలలేదు"అని వాపోయారు. "బీఆర్ఎస్ తెలంగాణను సాధించింది. స్థానిక యువతకు 95 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఉద్యోగాలలో స్థానిక రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రాష్ట్రపతి ఉత్తర్వులను సాధించారు"అని చెప్పారు. "సిద్దిపేటలో రెండు పడకల గదుల ఇండ్లు కట్టించి, నిరుపేదలకు ఇండ్లు ఇచ్చాము. రెండు పడకల గదుల ఇంటిలో ఉండే ముస్లిం అమ్మాయి సల్మా నేహా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. నాలుగు ఉద్యోగాలు వచ్చిన అమ్మాయిని ఎందులో చేరతావని అడిగితే జూనియర్ లెక్చరర్ గా చేరుతానని బదులిచ్చింది. ఆ అమ్మాయి ఆత్మ విశ్వాసం చూసినప్పుడు నాకు చాలా గర్వంగా అనిపించింది. ఆ అమ్మాయి లాగే మీరందరూ బాగా ఎదగాలని కోరుకుంటు న్నా. మీ అందరికీ శుభాకాంక్షలు"అంటూ ముగించారు.

### మాజీ సీఎం కేసీఆర్ పై నర్సారెడ్డి చేస్తున్న

# పోరాటానికి సంపూర్ణ మద్దతు

### మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23, (తెలంగాణ పత్రిక): మాజీ సీఎం కేసీఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కేసీఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.



అంతేకాకుండా కేసీఆర్ ఫాంహౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ. 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, టీపీసీసీ అధికార ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూ%శీ%రెడ్డి, ఎలక్షన్ రెడ్డి తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట, మార్చి 23 (తెలంగాణ పత్రిక):పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కోరుకున్నారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీ పెద్దమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం, శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 49వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం హరీశ్ రావు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, అన్నింటిలో శుభం చేకూరి, ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. శ్రీ పెద్దమ్మ ఆలయాన్ని గత ప్రభుత్వం హయాం రూ.32 లక్షలతో ఆలయాన్ని అభివృద్ధి చేశామన్నారు. సిద్దిపేటలో రాష్ట్రంలోనే ఆదర్శ గౌడ కన్వెన్షన్ హాల్ ను రూ.5కోట్లతో అద్భుతం గా నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయనిర్వాహకులు, ముదిరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు హరీష్ రావును సన్మానించారు.

## షాహిద్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువత ముందుకు సాగాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 23 : భారతదేశ బానిస సంకెళ్ళను తొలగించాలని దేశ స్వతంత్రం కోసం పరాయి పాలన పీడనను వ్యతిరేకిస్తూ నూనుగు మీసాల లేత నూతన యవ్వనములోనే తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబాన్ని సైతం ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94వ వర్ధంతి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో భగత్ సింగ్ గ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల వారి త్యాగాల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి ట్రంప్ ద్రోహంకారానికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు లోకం ముందు భాగాన నిలబడి పోరాటం చేయాలని. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ షాహిద్ భగత్ సింగ్ విగ్రహాల పోరాట కమిటీ కన్వీనర్ సుంచు దేవయ్య,గ్రామ మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామ్ రెడ్డి ,కమిటీ కో కన్వీనర్ బేజాడి కుమార్,గ్రామ పెద్దలు వంటేరు పెంటా రెడ్డి,ఇప్ప రామకృష్ణయ్య, కమిటీ నాయకులు,సుంచు మల్లయ్య,బర్మా బాబు,కొండం ఉపేందర్ రెడ్డి, బాల సిద్ధులు, ఇప్ప శ్రీనివాస్, సుంచు బాలయ్య సుంచు రాజు,పల్లపు రాములు ఇప్ప సాయి,ఒగ్గు భాను,యువకులు చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు మార్చి 23 (తెలంగాణ పత్రిక): పటాన్చెరువు మండల పరిధిలోని భానూరు కంచర్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం, లో పాల్గొని ఎమ్మెల్యే గుడెం మైపాల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాండు గౌడ్, సుధాకర్, శేఖర్, రాజ్ శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, షఫీ, సత్తయ్య, మాణిక్యం, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం...

## -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, మార్చి 23(తెలంగాణ పత్రిక): గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ సిఫారసు మేరకు ప్రభుత్వం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కోనాయిపల్లికి రూ. 10 లక్షలు, వెంకటాపూర్ గ్రామానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రెండు గ్రామాలలో మరిన్ని నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ద్వారా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. చేస్తున్న రోడ్డు పనులను ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందుతాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. గ్రామసభలో దరఖాస్తు చేయనివారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటీసి దువ్వల మల్లయ్య, గూడెపు శ్రీనివాన్ రెడ్డి, నందెబోయిన తిరుపతి, ఓరుగంటిబాలరాజు, గోనెపల్లి రాజు, దువ్వల స్వామి, దువ్వల సంపత్, కంచర్ల చంద్రయ్య, మల్లమారి కనకయ్య, గూడెపు వెంకట్ రెడ్డి, బైతి లక్ష్మన్, లింగంపల్లి రాకేష్, రాజు, చంద్రం, భాస్కర్ రెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు



చిన్నకోడూరు, మార్చి 23, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ నాయకులు నముండ్ల వినోద్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాల్గొని మండల కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కరుణ కటాక్షలు మా నాయకుడు నగరిగారి ప్రితంపై ఉండాలని, పది కాలల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మ వారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా మాదిగ కులాల అభివృద్ధికై ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతేకాకుండా వర్గీకరణ కోసం, జాతి కోసం నిరంతర పోరాటం చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం...

## -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, మార్చి 23(తెలంగాణ పత్రిక):గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు.

ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ సిఫారసు మేరకు ప్రభుత్వం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కోనాయిపల్లికి రూ. 10 లక్షలు, వెంకటాపూర్ గ్రామానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రెండు గ్రామాలలో మరిన్ని నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ద్వారా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. చేస్తున్న రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందుతాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. గ్రామసభలో దరఖాస్తు చేయనివారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు



చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటీసి దువ్వల మల్లయ్య, గూడెపు శ్రీనివాస్ రెడ్డి, సందెబోయిన తిరుపతి, ఓరుగంటి బాలరాజు, గోనెపల్లి రాజు, దువ్వల స్వామి, దువ్వల సంపత్, కంచర్ల చంద్రయ్య, మల్లమారి కనకయ్య, గూడెపు వెంకట్ రెడ్డి, బైతి లక్ష్మన్, లింగంపల్లి రాకేష్, రాజు, చంద్రం, భాస్కర్ రెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.

# తోపుదు బండి ఫౌండర్ సాదిక్ అలీ జ్ఞాపకార్థం రూ. 1,50,000 విలువైన "రంజాన్ తోఫా" అందజేత

## సేవ అనేది ఒక్క మతానికో, సమాజానికో పరిమితం కాదు. - ఉష సాదిక్ ఆలీ,దయాల కిషోర్ దత్



కల్లూరు, మార్చి 23 (తెలంగాణ పత్రిక) రంజాన్ పండుగను పురస్కరించుకుని తోపుదు బండి ఫౌండర్ సాదిక్ అలీ జ్ఞాపకార్థం ఉష సాదిక్ మానవతా హృదయంతో ముస్లిం కుటుంబాలకు ఆదివారం రూ. 1,50,000 విలువైన "రంజాన్ తోఫా" అందజేశారు. ఈ సందర్భంగా ఉషా సాదిక్ ఆలీ మాట్లాడుతూ సేవ అనేది ఒక్క మతానికో, సమాజానికో పరిమితం కాదు అని అది మనసున్న ప్రతి ఒక్కరి కర్తవ్యమే అన్నారు. తోపుదు బండి ఫౌండర్ సాదిక్ అలీ ఈ సిద్ధాంతాన్ని జీవితాంతం పాటిస్తూ పేదలకు అహర్నిశలు సేవలు అందించారు అన్నారు. ఆయన ఆశయాలను సజీవంగా నిలుపుతూ రంజాన్ తోఫా బహుకరించడం జరిగిందన్నారు. కిషోర్ దత్ మాట్లాడుతూ ఇది కేవలం సహాయం మాత్రమే కాదు, మానవత్వం, ప్రేమ, సహానుభూతి విలువలను ప్రతిబింబించే గొప్ప సంకల్పం అన్నారు. సాదిక్ అలీ సేవా మార్గాన్ని కొనసాగిస్తూ, సమాజానికి ఆదర్శంగా ఉష సాదిక్ ఆలీ నిలిచారు అని పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ ద్వారా నిజమైన రంజాన్ తాత్పర్యాన్ని చాటుకున్నారు ఉష సాదిక్ ఆలీ. సేవ చేయాలనుకోవడం ఒక సంకల్పం, దానిని కార్యరూపం దాల్చడం నిజమైన మానవత్వం అని , ఉష సాదిక్ ఆలీ త్యాగం, సహాయస్ఫూర్తి మనందరికీ ఆదర్శం అని కొనియాడారు. ఉష సాదిక్ రంజాన్ తోఫా %-% మానవత్వానికి అంకితమై సేవ అన్నారు. ఈ ఆలోచనను మనం కూడా అనుసరించి, "ఒక చిన్న సహాయం - ఒక గొప్ప మార్పు" అనే సంకల్పంతో ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత దయాల, శ్యామల, అన్నపూర్ణ, రచనశ్రీ , రూపశ్రీ, హైసన్ , మజ్హర్ , నజీర్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ ఓర్వలేకపోతుంది

## - బిఆర్ఎస్ సోషల్ మీడియాను నమ్ముకుంది- కేసీఆర్ ను క్యాంప్ ఆఫీస్ కి రప్పించండి- ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ధ్యేయం- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 23,(తెలంగాణ పత్రిక): యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి చేపట్టిన చలో రాజ్ భవన్ (ప్రజాపోరు యాత్ర) విజయవంతం అవుతుంటే భయంతో ప్రజలలో తమ పార్టీ అధినేత, గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ చులకన అవుతున్నాడని బిఆర్ఎస్ నాయకులు అభద్రతకు లోనవుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర గురించి సోషల్ మీడియాలో, వాట్సఅప్ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. పాదయాత్ర మొదలు కాకముందు నుంచే ఈ పాదయాత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి చేస్తున్నారని, వారికి మద్దతుగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మద్దతు పలుకుతూ సంఘీభావంగా వాళ్ళు పాదయాత్ర చేస్తున్నారని పేర్కొన్నారు. మొదటి రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో కూడా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంక్షరెడ్డి లెటర్ హెడ్ పై ఇవ్వడం జరిగిందన్నారు. ఈ యాత్రతో గజ్వేల్ ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు భయపడి గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి కారు, బైకుపై పాదయాత్ర చేస్తున్నట్టు ప్రచారం చేయటం సిగ్గుచేటని అన్నారు. నర్సారెడ్డికి నడుము నొప్పి ఉన్న మాట వాస్తవమన్నారు. వ్యక్తిగత విషయాన్ని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాలు మాని, శాసనసభ్యుడిగా ఎన్నికైనటువంటి కేసీఆర్ ను గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు తీర్చాలని, లేనియెడల మీ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజహర్, గుంటుకు శ్రీను, నాంపల్లి బాబూ రావు, ముక్తార్, కొడకండ్ల బాలు, అనంతరావుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ పేట గ్రామంలో ఈతవనం దగ్ధం...

## గుర్తుతెలియని వ్యక్తుల వల్ల సుమారుగా 300 ఈత చెట్లు దగ్ధం



నంగునూరు, మార్చి 23(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలోని గౌడ సొసైటీకి సంబంధించిన ఐదు ఎకరాలలో ఈత వనంలో సుమారుగా 300 చెట్లు అగ్నికి పూర్తిగా మంటల్లో మాడి పోయాయి. గుర్తుతెలియని వ్యక్తుల చర్యలకు ఈతవనం పూర్తిగా దగ్ధం కావడంతో వృత్తిని నమ్ముకున్న గీత కార్మికులకు జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 కుటుంబాలు నమ్ముకున్న గీతా కార్మిక వృత్తిని ఉపాధి కోల్పోవడంతో తీవ్ర ఆవేదన గురవుతున్నారు. ఈ సంఘటన పట్ల అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు బోరు మోటారు మంజూరు చేశారని తెలిపారు. పెంచిన ఈత వనంలోని చెట్లు గీత కార్మికులకు చేతికందే లోపే ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు అధికారులు, జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారులు పరిశీలించి గీత కార్మికులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

# బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించిన మహా యోధుడు భగత్ సింగ్

## - ఎంఎ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి -మొరిగాడి రమేష్ సిపిఎం పట్టణ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 23 :షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం జెండా గద్దె వద్ద నిర్వహించి విప్లవ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ. భారతదేశ దాస్య శు%శీ%కలాలను తెంపడం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలను సైతం త్రుణ తృణపాయంగా అర్పించిన విప్లవ వీరులను ఎన్ని వందల సంవత్సరాలైనా ఈ జాతి మరిచిపోదని భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు అన్నారు. భగత్ సింగ్ అనేక సందర్భాలలో ఈ దేశం నుండి బ్రిటిష్ వాళ్ళను పారదోలితే తెల్ల దొరలు పోయి నల్ల దొరలు అధికారంలోకి వస్తారని ఈ దేశ ప్రజల బ్రతుకులు మారాలంటే సమ సమాజం రావాలని సోషలిజమే మార్గమని ఆయన ఉరికమం ఎక్కే ముందు కూడా జైలులో ఉండి మార్క్స్ కు సంబంధించిన అనేక పుస్తకాలను అధ్యయనం చేశారు. భారతదేశ%శీ% అభివృద్ధి సాధించాలంటే దీనికి సోషలిజం ప్రధాన మార్గమని ఆయన దృఢంగా నమ్మారు ఆయన నిరంతరం మూఢ నమ్మకాలకు కులము మతము ప్రాంతాలకు అతీతంగా భగత్ సింగ్ ఆలోచనలు చేసేవారని అన్నారు. కానీ నేడు దేశాన్ని పాలిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలలో మూఢత్వాన్ని మతతత్వాన్ని పెంచి పోషిస్తుందని విద్యార్థులను సైతం మూఢనమ్మకాల వైపుకు మతతత్వం వైపుకు మళ్లించే విధంగా పాఠ్యపుస్తకాలను మార్చే ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించి సమాజంలో మూఢత్వానికి మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేష్ తాళ్లపల్లి గణేష్ రాజేష్ కాసుల నరేష్ మోరిగాడి లక్ష్మణ్ మోరిగాడి అంజయ్య యాసారపు ప్రసాద్ ఘనగాని రాజు బర్ల సిద్దులు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పుట్టల విద్యా సాగర్ సాయికుమార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించాలి .....

## -రేషన్ కార్డు ప్రాతిపదికన అర్హులను ఎంపిక చేయాలి -ప్రభుత్వానికి తిమ్మాయపల్లి రెడ్డి సంఘ సభ్యుల డిమాండ్



నంగునూరు, మార్చి 23 (తెలంగాణ పత్రిక):పభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం సభ్యులు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల యువకులకు మాత్రమే ఈ పథకంలో అవకాశం కల్పించారని చెప్పారు. ఈ పథకంలో నిరుపేద రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, ఇతర అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన యువకులకు కూడా అవకాశం కల్పించాలని వారు కోరారు. అగ్రవర్ణ సామాజిక వర్గాలలో ఎంతోమంది నిరుపేద కుటుంబాల యువకులు ఉన్నారని చెప్పారు. పేదరికంతో ఉపాధి లేక వలస వెళ్లి బతుకుతున్న వారు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రాతిపదికన కాకుండా రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్క యువకునికి రాజీవ్ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, రెడ్డి సామాజిక వర్గ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులకు ఇంటి స్థలాల మంజూరు చేయాలని ధర్నా చేస్తున్న విలేకరులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

**- పత్రికా విలేకరులు అడుగుతున్న ఇంటి స్థలాల కోరిక న్యాయమైనది : వనమా రాఘవ**

**-గతంలో కొత్తగూడెం పట్టణంలో మాజీమంత్రి వనమా సహకారంతోనే విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించారు : వనమా రాఘవ**




కొత్తగూడెం టౌన్ మార్చి 23 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెంలో విలేకరుల సోదరులు చేస్తున్న ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుంది

ప్రభుత్వం వెంటనే విలేకరులకు కేటాయించిన ఇంటి స్థలాలను విలేకరులకు మంజూరు చేయాలి లేదంటే పత్రికా విలేకరులతో కలిసి కొత్తగూడెంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపిన వనమా రాఘవ గంగ హుస్సేన్ బస్తీలో పత్రికా విలేకరుల సోదరులు ఇంటి స్థలాల కోసం చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేసి, సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, రుక్మేందర్ బండారి,

మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేసు నాయకులు కూసాని వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, తొగర రాజశేఖర్, నాగబాబు, తెలుగు అశోక్, దూడల కిరణ్, తాండ్ర శీను, శివ, అరుణ్, కరాటే శీను, మంజుల, సురేందర్, పెయింటర్ రాజేష్, ఆవునురు చంద్రయ్య, వినోద్, సుందర్, జానీ,నిజం, అమరేందర్, బొమ్మిడి రమాకాంత్, బంగువుల శ్రీధర్, లచ్చిరాం, బొట్టు శీను మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటిని నిల్వ చేయడం సామజిక బాధ్యత

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**




కొత్తగూడెం ఆర్సి మార్చి 23 (తెలంగాణ పత్రిక)నీటిని పొదుపుగా వాడుకుంటూ, నిల్వ చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం, శనివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో భూగర్భ జలాల వినియోగం, నిర్వాహణ, పెంపుదలపైలి వివిధ శాఖల అధికారులతో కలిసి అవగాహనా సదస్సు. నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్, ముఖ్య అతిధిగా పాల్గొనగా,,కొత్వాల,మరో అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆదర్శ రైతులను శాలువా, బొకేలతో సన్మానించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కొత్వాలను నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నీరు జీవకోటికి ఆధారమని అన్నారు. ఇంటి ప్రాంగణంలో, ఉద్యానవనాలలో, రోడ్ ప్రక్కన రీఛార్జి గుంతలు, సేద్యపు గుంతలు, కందకాలు నిర్మించాలన్నారు. ఎండిపోయిన బావులు, బోరుబావులలో వర్షపు నీటిని మళ్లించాలని,కొత్వాల, అన్నారు. అవగాహన సదస్సులో అధికారులు సూచించిన విధంగా నీటిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ %డ% అదనపు కలెక్టర్ విద్యా చందన, గ్రౌండ్ వాటర్ డిడి,రమేష్, జిల్లా వ్యవసాయ శాఖా అధికారి బాబురావు, డీపీవో,చంద్రమౌళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ, తిరుమలేశు, తహసీల్దార్ వివేక్, పాల్వంచ ఎంపీడీఓ,విజయభాస్కర్ రెడ్డి, ములకలపల్లి ఎంపీడీఓ,రేవతి, వ్యవసాయ శాఖ ఏ డి ఏ, నర్సింహారావు, ఇరిగియేషన్ డి ఈ, రాణి, ఐటిసి, చీఫ్ మేనేజర్ చంగల్ రావు, సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, ఎంపీవో,నారాయణ, ఏ.ఈ, శంభో శంకర్, ఏపీఓ, పోరండ్ల రంగా, రాంబాబు, హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాయి రామ్, మాజీ జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, బండ్ల రమణ, తదితరులుహాపాల్గొన్నారు.

# డిఎలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

**ఎస్.టి.యు. భద్రాద్రి జిల్లా కమిటీ**




కొత్తగూడెం టౌన్ మార్చి 23( తెలంగాణ పత్రిక):ఈ రోజు ఎస్.టి.యు భవన్ కొత్తగూడెం జిలా ఆఫీస్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశలో ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బి.చందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయు లకు బకాయి పడిన ఐదు డి.ఎ.లను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని ప్రకటించటం సరికాదు అనడం ఉద్యోగ,ఉపాధ్యాయుల గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను మరియూ వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని అధ్యక్షు డిమాండ్ చేసారు. ఎ.స్.టి.యు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. లాల్ మహమ్మద్ మాట్లాడుతూ.... కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయు లకు మరియు పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలలు కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం చాలా బాధగా ఉంది. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగం. వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రధాన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. గతంలో ముఖ్యమంత్రి స్వయంగా దశల వారిగా ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు అన్ని పరిష్కారిస్తానన్న హామీ ఇచ్చి 15 నెలలు అయినా నేటికి నెరవేరలేదు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల మరియూ రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని.. ఉపాధ్యా యులలో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఐదు డి.ఏ లను, పీ.ఆర్.సి, మరియూ పెండింగ్ బిల్లులను,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్.టి.యు) భద్రాద్రి జిలా ప్రధాన కార్యదర్శి ఎండి.లాల్ మహమ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్బారావు, రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవో కావేటి రాధాకృష్ణమూర్తికి అరుదైన గౌరవం - సత్య నాగ స్వచ్ఛంద సేవ సొసైటీ ద్వారా సేవలకి

కల్లూరు, మార్చి 23 (తెలంగాణ పత్రిక) : మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ నివాసి కావేటి రాధాకృష్ణమూర్తి అరుదైన గౌరవం డాక్టరేట్ ఆదివారం పాండిచ్చేరిలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ నుంచి తీసుకోవటం సంతోషకరమని అన్నారు. తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమతో వారి పేరున సత్య నాగ సేవా సొసైటీ ఏర్పాటు చేసి తనవంతు సహాయంగా వస్త్ర దానం అన్నదానం ఆర్థిక సహాయం చేసుకుంటూ తనదైన విధానంలో ఎంతో కొంత సహాయం చేస్తూ ఉన్న సందర్భంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ చైర్పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అతని సేవలు గుర్తించి పత్రికలలో మీడియాలలో వచ్చిన కథనాలు ద్వారా అతనికి ఏదో ఒక అచీవ్మెంట్ ఇస్తే అదే సంతోషంతో ఇంకా కొంతమంది నీ ఆదుకుంటాడు అనే సదుద్దేశంతో ఆమె ప్రమోట్ చేసి గోపి కన్నన్ రిజిస్టర్, జె ప్రభువు రాజేంద్రన్, డాక్టర్ గణేషన్, డాక్టర్ బి అంబిక నగ్రిత్, ప్రొఫెసర్ దొరై, డాక్టర్ డి లక్ష్మీకాంతం, డాక్టర్ ఎం కదిలివేర్, డాక్టర్ యూవీ రత్నం చేతుల మీదుగా ఆదివారం తమిళనాడు రాష్ట్రంలో పాండిచ్చేరి ఆదివారం బహుమతిగా డాక్టరేట్ బిరుదు రావటం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, వకల దేవీ,ఆంజనేయులు, మురళీ మోహన్, రమాదేవీ, ,జ్యోతి,విజయ్ కుమార్,బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలి...

**-అడిషనల్ పీపీ ఆత్మ రాములు**



నంగునూరు, మార్చి 23(తెలంగాణ పత్రిక):పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలని సిద్దిపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది దాడుల ఆత్మ రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత సిద్దిపేట జిల్లా అదనపు పీపీగా సీనియర్ న్యాయవాదిగా నియమితులైన సాదుల ఆత్మ రాములుకు పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది సాదుల ఆత్మ రాములు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట్ జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహాక అధ్యక్షుడు జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి, వారు తనని సిఫారసు చేశారని తెలిపారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని వెల్లడించారు. ఈ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని, పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా వమ్ముచేయనని ప్రమాణం చేశారు. అలాగే తన అధికారాలను స్వప్రయోజనాలకు ఉపయోగించబోనన్నారు. పద్మశాలి సమాజ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేలా వృత్తి ధర్మాన్ని పాటిస్తానని పేర్కొన్నారు. పద్మశాలి సమాజాభివృద్ధిలో తన వంతు చేయూతను అందిస్తానని చెప్పారు. సమాజ సభ్యులు అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు తాను తోడ్పాటు అందిస్తానని తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా చైతన్యం సాధించాలని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికలలో పద్మశాలి సమాజ ఐక్యత చాటాలని సూచించారు. అనంతరం ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్స్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణత సాధించిన కారంపూరి రాజేష్ ను సన్మానించారు. ఈ దర్భంగా న్యాయవాది కారంపూరి రాజేష్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ వారత్వాన్ని కొనసాగిస్తూ పేద ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. పద్మశాలి సమాజ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని, సమాజ సభ్యులు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షుడు రచ్చ సిద్దు, గౌరవ అధ్యక్షుడు దాసరి రామలింగం, మాజీ అధ్యక్షుడు దాసరి రవికుమార్, ఆకుబత్తిని రాము, అరగొండ శశికుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో వెల్లి విరుస్తున్న ఆధ్యాత్మిక భావన

**-శివాలయ పునర్నిర్మాణానికి కంకణ బద్ధులైన కసిరెడ్డి బ్రదర్స్-కీ: శే: కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం రూ.1,50, 516 రూపాయల విరాళం అందజేత**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి,22:(తెలంగాణ పత్రిక): భక్తి, శక్తి, ముక్తి మానవ జీవితంలో పరమపద సోపానాల్లాంటివని నవాబుపేట గ్రామ వాస్తవ్యులు కసిరెడ్డి కృష్ణారెడ్డి, కసిరెడ్డి రత్నాకర్ రెడ్డిలు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో..ఆ శివాలయాన్ని కూల్చివేసి..నూతన శివాలయ పునర్నిర్మాణానికి కసిరెడ్డి బ్రదర్స్ కంకణ బద్ధులయ్యారు. గ్రామస్తులనంతా ఏకం చేసి..విరాళాలు సేకరిస్తూ..శివాలయం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వారి తండ్రి కీ: శే: కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి స్మారకార్థం రూ. 1,50,516 రూపాయల విరాళం అందించి వారి భక్తి భావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భక్తి భావం వలన ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, ఈర్ష్య, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మందల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, కొక్కుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

# " జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ " సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్




సత్తుపల్లి, మార్చి 23 (తెలంగాణ పత్రిక)ఖమ్మం పట్టణం లో గల డీసీసీ కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన " జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ " సదస్సు కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ పాల్గొన్నారు... ఈ సదస్సు లో మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన నాయకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ నేడు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారు అని తెలిపారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సామాన్య న్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన పూర్తి నీ కాలరాస్తూ నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉంది అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు,బొట్టు, తిండి, భోజనం పై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మన అందరిపై ఉంది అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.. మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీజీ ని స్మరించుకుందాం మరియు రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుందాం .. అందుకే జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో రాష్ట్రంలో గ్రామాల్లో పట్టణాల్లో ఉద్యమించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువల్ల దుర్గా ప్రసాద్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజులిహన్మకొండ శ్రీధర్**




నర్సంపేట మార్చి 23 (తెలంగాణ పత్రిక) భగత్ సింగ్ 94 వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరుగుతున్న (1970–2025) పనిచేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనానికి తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరి కంభం ఎక్కారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో 1970 వ సంవత్సరంలో అధ్యయనం పోరాటం, స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్న నాయకులను పౌరులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని అన్నారు. నేటి యువతరం విద్యార్థులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కోరబోయిన కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, అక్క పెల్లి సుధాకర్, ఇస్లావత్ నెహ్రూ, వంగ రమేష్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్ ,బానోత్ లక్ష్మణ్ నాయక్ ,బానోత్ వీరన్న పాలడుగుల కుమారస్వామి, రమేష్ ,కందికట్ల వీరేష్, నరేష్ ,మధుకర్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - వడగండ్లతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే హరీశ్ రావు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 (తెలంగాణ పత్రిక): వడగండ్ల వానతో పంట నష్టం జరిగిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కోరారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు. పంట నష్టం అంచనాలను రూపొందించాలని అన్నారు. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి అదుకోవాలని కోరారు. వాన కాలం, యాసంగి రైతుబంధు (రైతు భరోసా) ఎకరానికి రూ.15వేల చొప్పున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రైతు బంధు రూపంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడని చెప్పారు. పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదన్నారు. రైతులకు మూడు పంటల బీమా రాలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండానే.. రుణమాఫీ చేశామని అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడుతున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పేవన్ని అబద్ధాలే అని విమర్శించారు. రాష్ట్రంలో ఎండల వల్ల పంటలు ఎండి పోవడం లేదని, కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు....కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తెచ్చిన కరవు అని విమర్శించారు.

## గుత్తా వెంకటేశ్వరావు ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న సండ్ర



వేంసూరు, మార్చి 23 (తెలంగాణ పత్రిక):వేంసూర్ మండలం, లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, పగుట్ల వెంకటేశ్వరావు, కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్రావు , నరకుళ్ళ శ్రీనివాసరావు , వల్లభనేని పవన్ కేశవరెడ్డి,రాం కేశవరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి తదితరులున్నారు

## చంద్రుగొండ లో రాష్ట్ర కమిటీ సమావేశం



సత్తుపల్లి, మార్చి 23 (తెలంగాణ పత్రిక)బీజేపీ బీజేఎంసీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ లోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ముఖ్య కార్యకర్తల రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ బీజేఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు దక్షిణ భారత ఇంచార్జ్ యశ్ పవార్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యకర్తలు మండలానికి 20 మంది చొప్పున మండల కమిటీలో ఉన్నవారు మాత్రమే హాజరు కావాలని పిలుపునిస్తున్నట్లు బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు గౌడ్, రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్, పొణక రాందాస్, కోడెం సీతాకుమారి, కుదురుపాక నిర్మల, గాదె సత్యం, కొట్టే కృష్ణ, బానోత్ శ్రీనివాస్, పుట్టబంతి హరిబాబు, ధనసరి సారమ్మ, బానోత్ జ్యోతి, పైదా సోము, కుంజా నాగేంద్రబాబు, కణితి సిసింద్రీ, పైదా నిర్మల, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ, మంగపతి, సోడే నాగరాజు, పినపాక రమాదేవి, ఈదుల్ల రవి, సయ్యద్ ఖమ్రుద్దీన్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ శెట్టిబలిజ సంఘం మండల నూతన కమిటి ఎన్నిక



కొత్తగూడెం టౌన్ మార్చి 23( తెలంగాణ పత్రిక) ఆదివారము ఉదయం 10.00 గం.లకు జరిగినశెట్టిబలిజ సంఘం సభ్యులు 9 వార్డులు సమావేశమై శ్రీ కడలి లేడిబాబు అధ్యక్షతన నూతన మండల కమిటి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సప్పిడి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా - మొల్లేటి రాము, కోశాధికారిగా దొంగ వెంకటరమణ, గౌరవ అధ్యక్షులుగా గుత్తుల సాగర్ ఎన్నిక అయినారు. దీనికి శెట్టిబలిజ సంఘం పెద్దలు అందరు హాజరైనారు. పెద్దలందరు శెట్టిబలిజ సంఘం కులం ను బీసీ గ్రూపు నుండి తెలంగాణ ఏర్పడి నుండి తెలంగాణ శెట్టిబలిజ కులం ను బి.సి. లో నుండి తొలగించారు. కావున ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం శెట్టిబలిజ కులంను బీసీ జాబితాలో చేర్చాలని అందరు కోరుచున్నాము.

## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,22 తెలంగాణ పత్రిక: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఆదివారం ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.200 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు మేళ తాళాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆలయ ప్రాంగణంలో కాటేజీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే రూ.12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట.. ఆధ్యాత్మిక, ధార్మిక దాతృత్వానికి నెలవు

### - రామరాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం - పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట... ఆధ్యాత్మిక, అన్నదాన కార్యక్రమాలకు నెలవని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని రామరాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమమని, హనుమాన్ స్వాములకు అన్నదానం సిద్దిపేట మొదటి స్థానంలో ఉందని చెప్పాడు. ఇక్కడ ఏ కార్యక్రమం తలపెట్టినా విజయం వరిస్తుందని తెలిపారు. అమరనాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో అమరనాథ్ లో దక్షిణ భారత్ దేశంలోనే మొదటి లంగర్ ఏర్పాటు చేసుకున్నామని, అయోధ్య లో కూడా అన్నదానం కార్యక్రమం పెట్టే గొప్ప అవకాశం సిద్దిపే టకు దక్కిందన్నారు. ఆధ్యాత్మిక ధార్మిక దాతృత్వానికి సిద్దిపేట పేరు గాంచిందని తెలిపారు. మొదట సిద్దిపేటలో హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే నేడు రాష్ట్రం అంతట చేస్తున్నారని చెప్పారు. అన్నదానం కోసం భవనం ఏర్పాటు చేసిన ఘనత సిద్దిపేటకు దక్కింద న్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు హరీష్ రావును సత్కరించారు

## భగత్ సింగ్ కు నివాళులర్పించిన డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, మార్చి 23 (తెలంగాణ పత్రిక):భారత స్వాతంత్ర్య సమర యోధుడు,ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సిపిఐ నాయుకులు దండు ఆదినారాయణ, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పోరాటానికి మద్దతు తెలిపిన బొమ్మెర శ్రీనివాస్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 23 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- జర్నలిస్టులు చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాటానికి మద్దతు తెలి పారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెంలో జర్నలిస్టులు చేపట్టిన ఇండ్ల స్థలాల రిలే నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. జర్నలిస్టులు నివాసం ఉండడానికి ఇంటి స్థలం ఇల్లు నిర్మించి ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎండనక,వాననక, రేయనక,పగులునక స్వచ్ఛందంగా సమాజ అసమాన తలను పోగొట్టడానికి పనిచేస్తూ సమాజాన్ని మేలుకొలుపు తున్న జర్నలిస్టులని వారి సమస్యలు ఇండ్ల స్థలాలతో పాటు,ఆరోగ్య రీత్యా హెల్త్ కార్డులు,వారి పిల్లలకు ఉచిత విద్య అందించే బాధ్యత ప్రభుత్వాన్ని దేనని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జర్నలిస్టులు అభద్రతతో బ్రతుకుతున్నారని వారికి భద్రతా కల్పించే బాధ్యత ప్రభుత్వాని దేనని తెలియజేశారు. చదలవాడ సూరి, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కండే రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డిది పాదయాత్ర కాదు దొంగ యాత్ర

# పోరుబాటు కాదు అది దొంగ బాట

### - ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే బాట
### - నర్సారెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన బిఆర్ఎస్ నాయకులు

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 23,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని ప్రజలలోకి వెళ్తున్నప్పుడు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందనీ బిఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక హామీలు అమలు చేయడం చేతకాక, గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక, రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రైతులకు సాగునీరు వదలాలని రైతులు, ప్రజలు త్రాగు సాగు నీరు కావాలని ప్రశ్నించడంతో అర్థం కాక తల పట్టుకుంటూ నర్సారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలను మోసం చేయడానికి, ఎక్కడ పదవి పోతుందో అని బాధతో అధిష్టానం దగ్గర మెప్పు పొందడానికి పదవులు పొందడానికి డబ్బులు దండుకోవడానికి కబ్జాలు చేయడానికి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండుకోవడానికి దొంగ యాత్రలను దొంగ బాటలను నర్సారెడ్డి చేస్తున్నాడన్నారు. నీ కాంగ్రెస్ పార్టీ గ్రూపుల వలన నిన్ను ఎక్కడ బర్తరఫ్ చేస్తారో అని దొంగ యాత్రలు చేస్తున్నావన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గాన్ని 10 వేల కోట్లతో అభివృద్ధి చేసి గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు మార్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయుడానికి తీవ్రంగా ఖండిస్తూ ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జుబేర్ పాషా, బెండే మధు, నవాజ్ మీరా, ఉడేం కృష్ణా రెడ్డి, రమేష్ గౌడ్, బొగ్గుల చందు, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, బొల్లారం ఎల్లయ్య, ఉమర్, నర్సింగరావు, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి: సీపీఎం!





సత్తుపల్లి,మార్చి 23 (తెలంగాణ పత్రిక):భగత్ సింగ్ ఆశయాలు సాధిస్తాం అని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు అన్నారు.ఆదివారం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన సీపీఎం కార్యాలయంలో జరిగిన భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నేటి యువత సింగ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల న్నారు.భాస్కర్,రమేష్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్న మంత్రి కొండా సురేఖ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,22 (తెలంగాణ పత్రిక): తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం దేవాలయంలో జరిగే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు, అధికారులతో కలిసి ఆదివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవ పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సంబంధించిన భూసేకరణ, ఇతర వివరాలను సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ అవసరమైన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం.

గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని వస్తాకొండూరు గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ యాటరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వంద మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ సురేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిని కలిసిన జెఎంఎం నేతలు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 23: జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను జెఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్,రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తో పాటు పలువురు నాయకులు ఆదివారం హైదరాబాదులో కలిశారు. పుష్ప గుచ్చాలు అందజేసి శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా కలిసి శుభాభినందనలు తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చిట్టిమల్ల మహేష్,గార ఉపేందర్,సంద అనిల్,కారం ప్రశాంత్,గొడిశాల నవీన్,ఎనమల రాకేష్ పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖ అమ్మపై అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నా

### -బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి, 22 ,(తెలంగాణ పత్రిక): కమీషన్ల కాంట్రాక్టులతో తన అనుచరులకు రూ.113 కోట్ల పనులు ఇప్పించుకున్నారంటూ మంత్రి కొండా సురేఖ అమ్మపై వస్తున్న అసత్యపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ అమ్మపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, చెల్లించుకుంటా రన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక బీసీ మహిళ నేత మంత్రిగా ఉండడం ఓర్వ లేక కొం దరు కావా లని రాద్ధాంతం చేస్తున్నార న్నారు. మరోసారి కొండా సురేఖ అమ్మపై అణిచిత వ్యాఖ్యలు చేస్తే..చూస్తూ ఊరుకోమని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



దుబ్బాక ప్రతినిధి, మార్చి23 (తెలంగాణ పత్రిక): మద్యానికి బానిసై వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్ఐ హరీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఎనుగుర్తి గ్రామానికి చెందిన సిర్ర ఎల్లయ్య (43) వ్యవసాయం చేస్తుండేవాడు. మృతుడు మూడు నెలల నుండి మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. గొడవ పడే సమయంలో తన భార్య మద్యం తాగవద్దని ఎంత చెప్పినా వినకుండా రోజు మాదిరిగా ఆదివారం మద్యం తాగి ఇంటికి రావడంతో ఎందుకు తాగావని అడగడంతో... మద్యం తాగనని భార్యకి చెప్పి ఉదయం పదిన్నర గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య సిర్ర రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆశా వర్కర్స్ ను అరెస్టు చేసిన పోలీసులు



వేంసూరు,మార్చి 23 (తెలంగాణ పత్రిక):వేంసూరు మండల ఆశా వర్కర్స్ ను,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ను సోమవారం హైదారాబాద్ లోని కోటి సెంటర్ లో గల వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర కమిష్నరేట్ వద్ద జరగనున్న మహాధర్నా కు వెళ్లకుండా ఆదివారం ముందస్తు అరెస్టు వేంసూరు పోలీసులు చేశారు.అరెస్టయిన వారిలో అరుణ,హిమాంజలి,సువార్త,హేమలత తదితరులు వున్నారు.

## నూతన వివోఏను ఎన్నుకున్న గ్రామ సంఘం

కుకునూరుపల్లి, మార్చి23, (తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ మహిళా గ్రామ సంఘాలలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాలకు ఎట్టకేలకు తెర పడింది. డ్వాక్రా సంఘాలలో అవినీతి, ఇన్సూరెన్స్ వ్యవహారలలో డబ్బులు గోల్ మాల్ వంటి అంశాలలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన అధికారులు చర్యలు తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. ఇటీవలే సమావేశం అయిన చిన్న కిష్టాపూర్ గ్రామ సంఘం నూతన వివోఏను ఎన్నుకుంది. నూతన వివోఏగా అదే గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతురాలు అయిన సోమి అశ్వినిని ఎన్నుకున్నట్లుగా గ్రామ సంఘం ప్రకటించింది.

## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



కొండపాక, మార్చి 23, (తెలంగాణ పత్రిక):ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ మాధవనేని రఘునందనరావు జన్మదిన వేడుకలను ఆదివారం కొండపాక మండల బీజేపీ అధ్యక్షులు నీల సత్యం ఆధ్వర్యంలో కొండపాక మండలం దుద్దెడ శంభు దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఎంపీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీది రామస్వామి, గజ్వేల్ పాండరి. అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బడేకోల్ నర్సింలు, వడ్లకొండ శ్రీహరి మంద బిక్షపతి, గజ్వేల్ శ్రీకాంత్, జక్కుల అనిల్, గజ్వేల్ పాండరీ. కరిడిపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘ భవనం, హాస్టల్ కోసం ఐదు ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వ విప్ కి వినతి పత్రం అందజేత

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 23)రాజన్న సిరిసిల్ల జిల్లా కురుమ కుల బాంధవులకు తెలియజేయునది ఏమనగా మన సిరిసిల్ల జిల్లాలో దాదాపుగా 55,000 జనాభా గల కురుమ కులస్తులు ఉన్నారు కావున మన సంఘ%శీ% భవనం మరియు హాస్టల్ భవనం కోసం జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల భూమి కేటాయించగలరని మన ప్రభుత్వ విప్ ఆది శీనన్న కి మరియు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కావున ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య,మరియు ముస్తాబాద్ మండల కురుమ సంఘం నాయకులు శీల ప్రశాంత్ మరియు వివిధ మండల గ్రామాల కులస్తులు పాల్గొన్నారు



## మానవ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న
# మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్

### -దక్షణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23, (తెలంగాణ పత్రిక): మానవ జీవితాలను మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేస్తున్నట్లు దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లక్ష్మక్కపల్లి ఆర్విఎం మెడికల్ కళాశాల వద్ద మానసిక వైద్యుల సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాఖ అధ్యక్షులు అశోక్ చందాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై యువత పక్కదారి పడుతుండడం దురదృష్టకరం కాగా, ప్రాథమిక స్థాయి నుండే అవగాహన కలిగిస్తూ వాటి బారిన పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉండడంతో పాటు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ పొందుతున్న మానసిక వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ఈ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో నూతన చికిత్స విధానాలు ఉత్తేజ పరుస్తాయని, అయితే గత మూడేళ్లుగా ఉత్తమ రాష్ట్ర శాఖగా గుర్తింపు పొందడం మంచి పరిణామని స్పష్టం చేశారు. యువ మానసిక వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేందుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మానసిక వైద్యులకు విద్య అవగాహన, వృత్తి నైపుణ్యానికి గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, ఒరిస్సా రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కర్, ప్రముఖ మానసిక డిపుణులు డాక్టర్ ఎర్ర శ్రీధర్, డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ పోరండ్ల కిషన్, డాక్టర్ మన్మోహన్ రాజ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అనిత, డాక్టర్ ఫణికాంత్, డాక్టర్ శరణ్య, కళాశాల సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నియోజకవర్గంలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ..!-భార్య మృతి..! భర్త పరిస్థితి విషమం..!



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన వివరాల్లోకి వెళితే సిద్దిపేట వైపు నుంచి వస్తున్న లారీ గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు సుతారి కిష్టయ్య, సుతారి సత్తవ్వలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. అనంతరం వారిపై నుంచి లారీ వెళ్లిపోవడంతో సుతారి సత్తవ్వ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సుతారి కిష్టయ్యకు కాళ్ళు, చేతులు విరిగి తీవ్రగాయాలయ్యాయి. సుతారి కిష్టయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం స్థానికులు క్షతగాత్రున్ని 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సత్తవ్వ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి పెళ్ళైన కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలంలో మృతురాలి కుమారుడు విలపించిన తీరు అక్కడ ఉన్న అందరిని కంటతడి పెట్టించింది. ఈ ఘటనతో ఆర్అండ్ఆర్ బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసిన గజ్వేల్ పోలీసులు గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

### - రూ. 29,430 వేలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం



గజ్వేల్ రూరల్, మార్చి 22,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాసారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పారిపోయారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 29,430 వేలు, 06 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. కారింగ్ల అభిరామ్ కుమార్ తండ్రి పోచయ్య,నివాసం క్యాసారం, చెంబాయ్యగారి చింటూ తండ్రి నర్సింలు, చాకలి బస్తి గజ్వేల్ పట్టణం, సంఘపు కనకయ్య తండ్రి రాములు, నివాసం క్యాసారం, నాగులపల్లి అశోక్ కుమార్ తండ్రి రాజయ్య, పటేల్ బజార్ గజ్వేల్, పెద్దూరు శివకుమార్ తండ్రి దక్షిణామూర్తి, వాసవి నగర్ గజ్వేల్ గా పేర్కొన్నారు. పారిపోయిన వారి వివరాలు కప్ప పోచయ్య, నివాసం క్యాసారం, వంటేరు మైపాల్ రెడ్డి, నివాసం క్యాసారం, శంభుగారి ప్రశాంత్,నివాసం గజ్వేల్ పట్టణంగా తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ యోధ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



ధర్మసాగర్ మార్చి 23 (తెలంగాణ పత్రిక):30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి షెడ్యూల్ కులాల వర్గీకరణను సాధించుకోవడం జరిగింది .కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిన సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాలకు అందడం లేదనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా మొక్కవోని పట్టుదలతో నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మండల ఉప అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ఎం.ఎస్.పి మండల ఉపాధ్యక్షులు గంగారపు చేరాల మాదిగఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి నాయకులు సింగారపు పోచయ్య సింగరపు ప్రసాద్ సోంపెల్లి సూరిబాబు సోంపెల్లి సురిబాబు సోంపెల్లి సుకెందర్ సింగరపు జనార్దన్ సోంపెల్లి రమేష్ సోంపెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్యను పరామర్శించిన మాజీ మంత్రి



బోయినిపల్లి, (తెలంగాణ పత్రిక, మార్చి, 23) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి లో వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి కొంతమంది యువకులు జాయిన్ అయ్యారని సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, ను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఆయన పేషెంట్ అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఈ సంఘటన గురించి తెలిసిన కేటీఆర్, కరీంనగర్ సభ ముగించుకున్న తర్వాత మార్గమధ్యంలో వెంకట్రావుపల్లి గ్రామములో ఆగి మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, ను పరామర్శించి, అక్రమ కేసు గురించి సిరిసిల్ల ఎస్పీ కి ఫోన్ చేసి,వెంటనే బోయినిపల్లి ఎస్సై, మీద చర్యలు తీసుకోకపోతే, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇలాంటి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడొద్దని కేటీఆర్, కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకని మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, 50000 యాభై వేయిల రూపాయల ఆర్థిక సహాయం చేసిన చొప్పదండి శాసనసభ్యులు సభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ కార్యవర్గం, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ సభ్యులు అర్థక సహాయం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సురకాని మల్లేశం కుటుంబానికి బోయినిపల్లి ఆటో యూనియన్ సభ్యులు 4500 వారి కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చెర్మెన్ నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి, మార్చ్ 23, (తెలంగాణ పత్రిక): జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం ఖలిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ మాతృమూర్తి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి టీఎస్ఎస్ సిసిడిసి మాజీ చెర్మెన్ నరోత్తం ఆదివారం సాయంత్రం వారి గ్రామానికి వెళ్లి పార్టీవాదేహానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ బాల్ రాజ్, నాయకులు విఠల్ రెడ్డి, క్రిష్ణ, సుధాకర్ రెడ్డి, పూర్ణచందర్, సంగన్న, రాజు తదితరులు ఉన్నారు.

## లొంక ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు....

పాలకుర్తి,మార్చి23(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని ఈరవెన్ను గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 9,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సత్తిరెడ్డి, చిట్యాల ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనే అశోక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షుడు ముస్కురాము, ముసుకు బాబురావు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు అశోక్, అనుముల రమేష్, మహమ్మద్ చాంద్ బాషా, గోనె మల్లేష్, దామర సోమయ్య, అనుముల రాజు, పులి శ్యామ్, దామెర ప్రశాంత్, లొంక సురేష్, గాదరి కుమార్, తోడుసు మల్లేష్ తదితరులున్నారు.

# నడుం వంచడమే కాదు..ప్రభుత్వ మెడలు వంచగలం..

### - చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు..
### - అన్నదాత కు అండగా నిలవాలని వినతి..

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 23ఈ నెల 24న నిర్వహించనున్న రైతన్నల చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. కథలాపూర్ మండలోని పలు గ్రామాలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మాట తప్పి రైతాంగాన్ని మోసం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్ర హీనులుగా రేవంత్ రెడ్డి మిగిలిపోతారని.. రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర పదిహేను వేలు రూపాయలు కొనుగోలు చేయాలని,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు..

### అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన అన్నదాత...

రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు,ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు.

### మద్దతివ్వాలని రైతు సంఘాలకు వినతి..

నేను సైతం అంటూ రైతులంతా ఏకం..ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం..మాఫీ అయ్యేదాకా పోరాడుతామని హెచ్చరిక..రుణమాఫీ ధోకాపై ఆగ్రహం.రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో చలో అసెంబ్లీ ముట్టడి నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న రుణమాఫీ కాని రైతులు ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలంటూ పిలుపు వైరల్‌గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీపై నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులంతా తరలిరావాలని కోరారు. తమ పోరాటానికి అన్ని కుల,రైతు సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. రుణమాఫీ కాలేదనే బాధ తో రైతులు చనిపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు..ఎక్కడికక్కడ గ్రామాల వారీగా రుణమాఫీ కాని రైతులు నిత్యం ఏదో ఒకచోట నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు.. ఏకంగా అసెంబ్లీ ముట్టడికి సిద్ధం అవడంతో అన్నదాత ఆగ్రహానికి ప్రభుత్వం ఎదుర్కోక తప్పని పరిస్థితి... ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. అయితే కఠిన నిబంధనలు, షరతులతో అర్హులైన రైతుల సంఖ్యలో కోత పెట్టారు.ప్రభుత్వం పేర్కొన్న అన్ని అర్హతలు ఉన్న రైతుల్లో చాలామందికి ఇంకా మాఫీ కాలేదు. దీంతో ఆయా రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రేషన్ బియ్యన్ని తరలిస్తున్న డీసీఎం వ్యాన్ పట్టివేత..



### - వీణవంక ఎస్సై తోట తిరుపతి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 23. వీణవంక మండలం రెడ్డిపల్లి శివారులో డీసీఎం వ్యాన్ టీఎస్ 02 యుడి1582 లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వీణవంక పోలీసులు ఆదివారం ఉదయం పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వ్యానులో 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, 250 ప్లాస్టిక్ సంచులలో ఉన్నాయని, వ్యాన్ డ్రైవర్ గద్దల రవి వర్మ, తాడెం రమేష్ లను పట్టుకొని, వ్యాన్ ను, పోలీస్ స్టేషన్ తరలించి, ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగిందని, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## మరింగంటి "చూశాను సీతమ్మను" అగ్రహారంలో ఆవిష్కరణ





సిరిసిల్ల టౌన్ మార్చి 23(తెలంగాణ పత్రిక )అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సుందర కాండ లోని చూశాను సీతమ్మను అనే ఆడియో ను ఆవిష్కరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన ఉభయ వేదాంత ప్రవరక్తులు శ్రీమాన్ మరింగంటి శ్రీ రంగాచార్యులు చే విరచితమైన "చూశాను సీతమ్మను" సుందరకాండ లోని భాగము ఆడియోను ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు బంధుమిత్రులు భక్తుల సమక్షంలో ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మరింగంటి శ్రీ రంగాచార్యుల చేత ప్రభావితమైన డిగ్రీ కళాశాల రిటైర్డ్ ఉపన్యాసకులు శ్రీమాన్ చింతపట్ల శ్రీనివాస్ చార్యులు ఈ ఆడియోను ఆవిష్కరించి, వారితో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని అలాగే సుందరాకాండలోని ప్రధాన ఘట్టం "చూశాను సీతమ్మను" సంబంధించి సవివరమైన వ్యాఖ్యానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఆంజనేయులు, లచ్చన్న, శ్రీధర్, అనంత ఆచార్యులు తో పాటు ప్రసాద్, వెంకట రమణాచార్యులు, వేణుగోపాల్, శ్రీవైష్ణవ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మరింగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌ను వెంటనే రద్దు చేయాలి

### - ఆన్ లైన్ పేరుతో గరణ మోసం
### - శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



గంభీరావుపేట్ తెలంగాణ పత్రిక మార్చి 23ఆదివారం రోజున ఉప్పల్ క్రికెట్ స్టేడియం దగ్గర శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే అద్వరం లో నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం గణేష్ మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు అన్ లైన్ పేరుతో సుమరు 50 వేలా నుండీ 60 వేలా టికెట్లను అరగంటలో విక్రాయం చెయడం జరిగింది ఆన్ లైన్ పేరుతో క్రికెట్ అభిమానులకు మోసం జరిగిందని దీనిపై పూర్తిగా విచారణ జరిపించి దీని వెనుక ఎంతటి



వారు ఉన్న వదిలి పెట్టకుండా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ను వెంటనే రద్దు చేయాలి శివసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జి పూస శ్రీనివాస్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు గణేష్ గౌటే గోపాల్ నర్సింగ్ విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి మనోజ్ దీపక్ రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## టి ఆర్ నగర్ బస్తీ దవాఖాన ను తనిఖీ చేసిన ఉపవైద్యాధికారి

మార్చి 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల మండలంలోని తారకరామ నగర్ లోని బస్తీ దవాఖానాను జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరిపడా మందులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు ఆస్పత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.



## వాటర్ టెక్నాలజీ అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన గడ్డం సిద్ధార్థ

మల్లాపూర్ మార్చ్ 23 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన గడ్డం సిద్ధార్థ ఇండియన్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ న్యూఢిల్లీలో వాటర్ టెక్నాలజీ అనే అంశం పైన పరిశోధన చేసి ఈరోజు డాక్టరేట్ పొందడం జరిగింది. డాక్టర్ గడ్డం సిద్ధార్థ చిన్ననాటి నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు గడ్డం చిన్నరాజం – అంజమ్మ మరియు ఢిల్లీ ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ప్రొఫెసర్స్ సహకారంతో న్యూఢిల్లీలో ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో గత నాలుగు సంవత్సరాలుగా వాటర్ సైన్స్ టెక్నాలజీ అనే అంశంపై అనేక పరిశోధనలు చేసి చివరికి ఉన్నతమైన చదువు పిహెచ్డి ని పూర్తి చేసి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న సందర్భంగా ఈరోజు



యూనివర్సిటీ గడ్డం సిద్ధార్థ కు డాక్టరేట్ అందించడం జరిగింది.దీనితో గ్రామములో పలువురు గ్రామస్తులు, యువకులు అభినందలు తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ,మార్చి,23, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ధర్మదర్శనంలో ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ భక్తులు వేడుకున్నారు. ముందుగా తలనీలాలు సమర్పించి స్వామి వారి ధర్మగుండంలో స్నానాలు ఆచరించి. కోడె మొక్కులతో పాటు కుంకుమార్చన పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 23 కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆదివారం నవతారం యూత్ , యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్,రాజ్ గురు, సుక్ దేవ్ వర్ధంతి నిర్వహించారు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆంగ్లేయుల దాస్య శృంకలాల భారతదేశ విముక్తి కోసం చిన్న వయసులో ఉన్న తమ ప్రాణాలు తృణపాయంగా విడిచిన సమరయోధులన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మారుతి ప్రశాంత్ ,ప్రతాప్, ప్రమోద్ ,శ్రీకర్ లు ఉన్నారు



## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

### - కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని కాంగ్రెస్ నాయకుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని



పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

### - జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు.

హుజురాబాద్ మార్చి 23 (తెలంగాణ పత్రిక)చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, అన్నారు. పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజును చేసే దిశగా పరిపాలన అందిస్తుందని, ఏ ఒక పంట చేను ఎండిపోకుండా మీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఇది జీర్ణించుకోలేక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి అభియోగాలు మానుకోవాలని సూచించారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,హుజురాబాద్ నియోజవర్గ



ఇన్చార్జ్ ఓడితల ప్రణవ్ బాబు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, వెనిశెట్టి ప్రకాష్, లక్ష్మణరావు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

- తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా?
- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు
- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు
- రుణమాఫీ పూర్తయ్యిందని ప్రకంటించం సిగ్గు చేటు
- బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది
- బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ను నడిపింది బీఆర్ఎస్ నాయకుడే
- టీచర్లరా....మీ భవిష్యత్ కోసం తపస్ లో చేరండి
- తపస్ పక్షాన ఉద్యమాలను ఉధృతం చేయండి
- మీ ఉద్యోగాలు పోతే... బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటాం
- కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించిన తపస్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. “స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు”అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. “నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?” అని ఫైర్ అయ్యారు.ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు.టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే... ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు.ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే.బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది... నిత్యం మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా.టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది. ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి



ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంది? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి. ఒకవైపు రాష్ట్రంలో సాగు నీరందక రైతులు 10 లక్షలకుపైగా పంట నష్టపోయిర్రు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలతో మళ్లీ పంట దెబ్బతిన్నది. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద రోగులు ట్రీట్ మెంట్ కు నోచుకోవడం లేదు. పెండింగ్ లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయి. పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడంతో వేలాది మంది మాజీ సర్పంచులు అప్పులపాలై బజారునపడ్డరు. చాలీచాలని వేతనాలతో అంగన్ వాడీలు, ఆశావర్కర్లు రోడ్లపై ధర్నా చేస్తూ ఆర్తనాదాలు చేస్తున్నరు. ఉద్యోగాలు రాక లక్షల మంది నిరుద్యోగులు అరిగోస పడుతున్నరు. పీఆర్సీ అమలుకాక, 5 డీఏలు అందక, దాచుకున్న జీపీఎఫ్ పైసలందక లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధపడుతున్నరు. రిటైర్డ్ మెంట్ బకాయిలు చెల్లించక, పెన్షనర్ల సమస్యను పరిష్కరించకపోవడంతో వృద్దాప్యంలో మాకెందుకీ గోస అంటూ పెన్షనర్లు కన్నీళ్లు కారుస్తున్నరు...రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలుకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి?. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

# గత ప్రభుత్వం చేయలేని పనులు వెంటనే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేయాలి

**- సీపీఐ నియోజకవర్గం ఇంచార్జ్**



వేములవాడ,మార్చి,23, తెలంగాణ పత్రిక. వేములవాడ గత ప్రభుత్వం చేయలేని పనులు వెంటనే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేయాలి అని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సీపీఐ కడారి రాములు. మాట్లాడుతూ వేములవాడ దేవస్థానం దక్షిణకాశిగా పేరుగాంచింది అని,లక్షలాది భక్తులు వస్తున్నారని దాని ద్వారా కోట్లాది ఆదాయం వస్తోందని,గత శివరాత్రికి భక్తులకు వసతి గదులు దొరకక తీవ్ర ఇబ్బంది పడ్డారని,ప్రభుత్వ అధికారులకు మాత్రం వసతి గదులు ఇచ్చి,భక్తులను విస్మరించారని అన్నారు.గతంలో వాగులో,ఇతర స్థలాల్లో తాత్కాలికంగా తడకలతో వసతి కల్పించేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని,మంచినీటి ,ఇతర సౌకర్యాలు సరిగా లేవని అన్నారు. పది సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్లు ఇస్తామని మాటల వరకే పరిమితం అయి%శీ%దాని,కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయశాఖ అధికారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.నిత్యాన్నదానం తిరుపతి,భద్రాచలం,యాదగిరిగుట్ట మాదిరిగా ఏర్పాటు చేయాలని ఆదాయం ఉన్నప్పటికీ కొంతమంది కి మాత్రమే పెడుతున్నారని అన్నారు.నూతన వసతి గదులు భక్తుల అవసరాలకు అనుకూలంగా నిర్మించాలని,వేములవాడలో 35 -45 సంవత్సరాల క్రితం నిర్మించిన పెద్దమోరి శిథిలావస్థకు చేరిందని ఎన్నో దరకాస్తులు పెట్టినప్పటి ఎలాంటి చర్యలు లేవని అన్నారు.వేములవాడ మూలవాగు వద్ద పార్కింగ్,గార్డెన్ చేస్తామని సర్వే చేశారని,వేములవాడ ఎల్లమ్మ,జర్మన్ గెస్ట్ హౌస్ దాకా వాగు పక్కన మరమ్మతులు చేస్తామని చెప్పి చేయలేదని,కూరగాయల మార్కెట్ నుండి బస్టాండ్ వరకు చేసి కాలయాపన చేస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు.బైపాస్ రోడ్ లో మోర్లు నిర్మించి బిల్లలు వాటిపైన వేయలేదని పైగా సూచన బోర్డులు పెట్టక పోవడంతో యాత్రికులు ఇబ్బంది పడుతున్నారని,ఆక్సిడెంట్ లు అవుతున్నాయని ఎలాంటి స్పందన లేదని అన్నారు.బస్ డిపో పక్కన కట్టినటువంటి డబుల్ బెడ్రూమ్ లను నిర్మించి అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల.పోశెట్టి,పెంట.వల్లయ్య, శేఖర్,కోరేపు.శ్రీను,కోరేపు.క్రాంతి,రాజన్న,కనకన్న,ముంబై.లక్ష్మన్ తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షం, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...





**- బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు.**

ముస్తాబాద్ మార్చ్ 23 తెలంగాణ పత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాధ్ మండలం బధనల్, వెంకట్రావుపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం వడగళ్ల వాన కురిసి దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పరిశీలించారు. బాదిత రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.....సుమారు 500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేశారు కాని, నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. గత రాష్ట్ర ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఫసల్ భీమా యోజన ఎందుకు అమలు చేయలేదని గోపి ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు అంజా గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ బిజెపి ప్రధాన కార్యదర్శి, క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, మీసా సంజీవ్, రమేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, కోలా కృష్ణ, శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా మారపెల్లి మొగిలయ్య..



హుజురాబాద్ మార్చి 23 (తెలంగాణ పత్రిక) జమ్మికుంటకు చెందిన మారపల్లి మొగిలయ్య కు బహుజన సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా పదవి బాధ్యతలు అప్పగించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, మంద ప్రభాకర్, ఇందుకు సహకరించిన సెంట్రల్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిశాని రామచంద్రానికి మారపల్లి మొగిలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయునిగా పదవి విరమణ చెంది ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థి అయిన నాపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని ఎల్లప్పుడూ పార్టీకి వెన్నంటి ఉంటానని నా వంతు సహాయంగా పార్టీని ముందుండి నడిపిస్తానని మారపల్లి మొగిలయ్య, విలేకరుల సమావేశంలో తెలిపారు...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...




వేములవాడ మార్చి 23 తెలంగాణ దినపత్రిక వేములవాడ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం ఫంక్షన్ హాల్ లో 50 సంవత్సరాల క్రితం స్థానిక %ఓజూష్ఠం% ఎస్ఎస్సి 1974 75 టెన్త్ బ్యాచ్ జెడ్పిహెచ్ఎస్ వేములవాడ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకొని ఈ రోజున స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ (50) సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి విద్యార్థులు అలాగే ఆనాటి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తమ బాల్యమిత్రులతో సరదాగా గడిపారు ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించుకొని కార్యక్రమం ప్రారంభించుకున్నారు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఆనాటి రోజులలో ఆడిన ఆడిన పాడిన పాటలు అలాగే ఉపాధ్యాయులతో తమ మధ్య ఏ విధమైన అనుబంధం ఉండేదో గుర్తు చేసుకున్నారు ఈనాడు తమతమ జీవితంలో ఉన్నత ఉద్యోగాలు వ్యాపారాలు తదితర వృత్తులలో తమ ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు.. ఈరోజు తమ తమ హెూదాలు అన్ని మరిచిపోయి మళ్లీ తన బాల్య మిత్రులతో వెళ్లి ఆడిపాటలతో సేదతీరారు.. ఈ కార్యక్రమానికి 50 మందికి పైగా మహిళా సహెూదరులతో పాటు కొంతమంది ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత తీసుకొని విజయవంతంగా నిర్వహించిన బుస శ్రీనివాస్.. ప్రతాప్ రామకృష్ణ సిహెచ్ వేణుగోపాలరావు ఎన్ రాజేంద్రప్రసాద్ కే జగదీశ్వర్ ఆర్ శివప్రసాద్ జక్కయ్య రాజు తదితరులు విజయవంతంగా నిర్వహించారు

# భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చెయ్యాలి




**- భగత్ సింగ్ కి భారత రత్న ఇవ్వాలి**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**


కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:విప్లవ వీర కిశోరం,భారత స్వాతంత్ర్య సమర యోధుడు షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో 94 వ వర్ధంతి ని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ భగత్ సింగ్ కు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం యుక్తవయసులో ఉరికంబాన్ని ముద్దాడిన సమరయోధులు భగత్ సింగ్ అని భగత్ సింగ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలలో చేర్చి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, నగర అధ్యక్షకార్యదర్శులు మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము, ఉపాధ్యక్షుడు కనకం సాగర్, జిల్లా నాయకులు బోయిని విష్ణు సాయి సాయికుమార్ అనూష తదితరులుపాల్గొన్నారు

# హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక / హుజురాబాద్, మార్చి 23.హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీకి అధ్యక్షుల, కార్యదర్శి పదవికి ఎన్నికలు ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సంఘంలో మొత్తం 245 మంది సభ్యులకు గాను, 175 మంది సభ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి చెన్నూరు సురేష్ కుమార్ మరియు ఎలాబాక కృష్ణకుమార్ పోటీ పడగా చెన్నూరు సురేష్ కుమార్ కి 103, ఎలబాక కృష్ణకుమార్ కి 67, చెల్లుబడి కాకుండా 5 ఓట్లు నమోదు అయ్యాయి. కార్యదర్శి పదవికి అనురాగ్ రోహిత్ దామెర మరియు చిట్టెంపల్లి ఉపేందర్ రావు పోటీ పడగా అనురాగ్ రోహిత్ దామెరకి 117, చిట్టెంపెల్లి ఉపేందర్ కి 53 ఓట్లు రాగా 5 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. దీంతో అధ్యక్షులుగా చెన్నూరు సురేష్ కుమార్, కార్యదర్శులుగా అనురాగ రోహిత్ దామెరలు ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కోశాధికారిగా భాగవతుల శ్రీకాంత్ శర్మ, ఉపాధ్యక్ష పదవికి కొదుమగుళ్ల నందకిషోర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్, వెలగందుల సాగర్, నెల్లి లక్ష్మీపతి మరియు జయపాల్ రెడ్డిలు తెలిపారు. గెలుపొందిన వారికి ధ్రువీకరించి ఎన్నిక కాబడినట్లు వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మిగతా సభ్యులకు గాయత్రి బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# హిమ్మత్ నగర్ గ్రామం లో ఉచిత కంటి వైద్య శిబిరం



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 23) హిమ్మత్ నగర్ గ్రామంలో సర్వు శ్రీనివాస ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చూపు దూరపు చూపు తలనొప్పి మొదలగు అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. దీనికి సహకరించిన శ్రీ వర్ష కంటి హాస్పిటల్ యజమాన్యానికి మరియు డాక్టర్లు మరి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు సర్వు శ్రీనివాస్ గ్రామ ప్రజలు తెలియజేసినారు

# ఇందిరా మహిళాశక్తి పథకం తో మహిళలకు ఆర్థిక ప్రగతి

- స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు వడ్డీలేని రుణాలు
- మహిళామణులు ఆర్థికంగా ఎదిగేందుకు మార్గం సుగమం
- రూ. 105 కోట్ల రుణాలు మంజూరు
- బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం సాధన
- శ్రీనిధి కింద 59 కోట్ల రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం పూర్తి
- జిల్లాలో పలు యూనిట్ల స్థాపన తో వారి జీవితాల్లో వెలుగులు



సిరిసిల్ల, మార్చి23,(తెలంగాణ పత్రిక)మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ నిలదొక్కుకునేందుకు మార్గం సుగమం చేసింది. పలువురు మహిళలు జిల్లాలో వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళు తున్నారు.

### రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించి, దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించి, పథకానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు.

### విభిన్నమైన యూనిట్లు స్థాపించి..

ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. విభిన్నమైన వ్యాపార యూనిట్లు స్థాపించి దముందుకు సాగుతున్నారు. డెయిరీ యూనిట్, కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్ మిల్, మదర్ యూనిట్ (పెరటి కోళ్ల పెంపకం) కుట్టు మిషన్ కేంద్రం, బేకరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మొబైల్ టిఫిన్ సెంటర్, చట్నీస్ అండ్ స్నాక్స్, మిల్లెట్స్ పౌడర్, రిటైల్ ఫిష్ ఔట్లెట్లు ఏర్పాటు చేసి, తమ వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్కొకరికి వారి వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు రుణాలు ఇవ్వగా, దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.వివిధ యూనిట్లకు రూ. 105 కోట్ల రుణాలు మంజూరుబ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం సాధనశ్రీనిధి కింద 59 కోట్ల రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం పూర్తివివిధ ఎంటర్ ప్రైజెస్ లు రూ. 100 కోట్ల 91 లక్షలతో మొత్తం 5,123 యూనిట్లు, పాడి గేదెల యూనిట్లు రూ. కోటి 57 లక్షలతో 185 యూనిట్లు, పెరటి కోళ్ల పెంపకం రూ. 93 లక్షలతో 621 యూనిట్లు, మదర్ యూనిట్స్ రూ.31 లక్షలతో 9 యూనిట్లు, మొబైల్ ఫిష్ ఔట్ లెట్ రూ. 10 లక్షలతో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ రూ. 98 లక్షలతో 53 యూనిట్లు, మిల్క్ పార్లర్ రూ. 7.50 లక్షలతో మూడు యూనిట్లు, క్యాంటీన్ లు రూ. 8 లక్షలతో మూడు యూనిట్లు, రూ. 3 లక్షలతో ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేశారు.

### కోడి పిల్లలు పెంచుతున్నాం..

ఆలూరి ప్రేమల, మదర్ యూనిట్ నిర్వాహకురాలు, గోపాల్ రావుపల్లె. ఇందిరా మహిళా శక్తి కింద రూ. లక్ష రుణం తీసుకున్న. దానితో మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్ లో పెరటి కోడి పిల్లలు తీసుకు వచ్చి పెంచుతున్నాము. ఒక్కో పిల్లను 35 రూపాయలకు కొనుగోలు చేసి, 45 రోజులపాటు పెంచి దానిని రూ.100 కు విక్రయిస్తున్నాము. వ్యాక్సిన్లు, దాణా ఇతర ఖర్చులు మినహా మాకు దాదాపు రూ. 30వేలకుపైగా మిగులుతున్నాయి.

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..

టేకుమల్ల లక్ష్మి, మొబైల్ క్యాంటీన్ నిర్వాహకురాలు, తంగళ్ళపల్లి. నా పేరు టేకుమల్ల లక్ష్మి. మా మహిళా సంఘం పేరు శ్రీ సాయిరాం. నాకు మా సంఘం తరపున రూ. మూడు లక్షల రుణం ఇందిరా మహిళా శక్తి కింద అందింది. దీనితో మొబైల్ క్యాంటీన్ కొనుగోలు చేశాము. రద్దీ ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసి మా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాము. నిర్వహణ, ఇతర ఖర్చులు పోను మాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. మాకు రుణాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు కృతజ్ఞతలు.

### పాల ఉత్పత్తులతో ఆదాయం..

వంకాయల సరిత, డెయిరీ యూనిట్ నిర్వాహకురాలు, రుద్రవరం. రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవ సహకారంతో నాకు రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. డెయిరీ యూనిట్ ను రుద్రవరంలో ఏర్పాటు చేసుకున్న. పాలు, పెరుగు ఇతర పదార్థాలు విక్రయిస్తున్న. నెలకు దాదాపు రూ. 15 వేల దాకా ఆదాయం వస్తుంది. నాకు అవకాశం కల్పించిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.మా కుటుంబానికి ఆర్థిక భరోసా.. పసికంటి రాజమణి, ఆయిల్ మిల్ నిర్వాహకురాలు సంకేపల్లి. రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇందిరా మహిళా శక్తి కింద రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. సంకేపల్లిలో ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకున్న. నువ్వుల, పల్లి, ఇతర నూనె పదార్థాలు విక్రయిస్తున్న. కరెంటు బిల్, ఇతర ఖర్చులు పోను నెలకు రూ. 10 వేల దాకా ఆదాయం వస్తుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడంతో నా కుటుంబానికి నా వంతుగా ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నాను. నాకు చేయూత నిచ్చిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కు ధన్యవాదాలు.

### ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా..

శేషాద్రి, డీఆర్డీఓ.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాము. జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ ల నుంచి రుణాలు ఇప్పిస్తున్నాము. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి.. సందీప్ కుమార్ ఝూ, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులైన మహిళలందరూ ఒక ప్రణాళిక తో, మార్కెట్ డిమాండ్ ననుసరించి ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలి.మహిళలకు మంచి అవకాశం.. ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ. మహిళామణులు ఆర్థికంగా రాణించేలా.. వృద్ధిలోకి వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుంది. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.

# సిరిసిల్ల పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి..

**- మురికి కాలువలు, చెత్తా చెదారం నిత్యం తొలగించాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**- పద్మనగర్ లోని ఈటీపీ ప్లాంట్, సంజీవయ్య నగర్ కమాన్ వద్ద డ్రైనేజీ, శ్రీనగర్ కాలనీ, కొత్త చెరువు పరిశీలించిన కలెక్టర్**





సిరిసిల్ల, మార్చి 23,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్య నగర్ కమాన్ వద్ద డ్రైనేజీని కలెక్టర్ ఆదివారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో కలిసి పరిశీలించారు. ఇక్కడ నీరు నిలవకుండా వారం రోజుల్లోగా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పనులు చేపట్టేందుకు ముందు అన్ని సామాగ్రి, మురుగు నీరు వెళ్లేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం పద్మనగర్ లోని ఈటీపీ ప్లాంట్ ను పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా కొత్త చెరువు వద్దకు వెళ్లి, పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు వద్ద చెత్తా చెదారం, గడ్డి వ్యర్థాలు తొలగింప జేయాలని, నాలా లోని పూడిక తొలగించాలని, మురుగు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.సిరిసిల్ల పందులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశంపందుల పెంపకం కోసం ఇదివరకే 5 ఎకరాల స్థలం ఇచ్చామని, అయిన బయట ఎందుకు పందులు కనిపిస్తున్నాయని మున్సిపల్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ నగర్ కాలనీ నిర్మించనున్న రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, ఇరువైపులా మొక్కలు పెట్టించాలని ఆదేశించారు. డివైడర్ మధ్యలో పూల ఇతర మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో ఎక్కడా చెత్తా చెదారం, మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలాలు గుర్తించి, వాటికి పన్ను వేయాలని మున్సిపల్ కమిషనర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి...

**- ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ పై జిల్లా కార్యదర్శి లు గజ్జెల శ్రీకాంత్, తిరుపతి నాయక్**





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుండి బస్టాండ్ మీదగా భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్ మాట్లాడుతూ దేశ విముక్తి కోసం సామ్రాజ్యవాద కసాయితనాన్ని సవాల్ చేసి మృత్యువును ముద్దాడిన విప్లవకారులు భగత్ సింగ్ రాజగురు, సుఖ్ వార్ వారు దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రేసేతర కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. దానిని సాధించడానికి వారు చూపిన తెగువ, త్యాగం, ధైర్యం, సామ్రాజ్యవాద వ్యతిరేకత నేటి మన దేశ విద్యార్థి, యువజన ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్రను వేసింది. వారు వెదజల్లిన త్యాగాల విప్లవ పరిమళం నేటికీ స్ఫూర్తినిస్తూనే ఉంది. కానీ బిజెపి అధికారంలోకి వచ్చి అప్పటినుండి విద్యలో మతోన్మాదాన్ని కాషాయకరణాన్ని జొప్పించే ప్రయత్నం చేస్తుంది అందులో భాగంగా నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి పూర్తిగా ప్రాథమిక విద్యను పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుంది అన్నారు. పాఠ్యపుస్తకాలలో స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల యొక్క చరిత్రను తీసివేస్తూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి సంబంధం లేని వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించే ప్రయత్నం చేస్తుంది. కావున నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరడం జరుగుతుంది. అదేవిధంగా రోజురోజుకీ నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్న కానీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకునే పరిస్థితి లేదు కావున భవిష్యత్తులో శాస్త్ర విద్యా విధానం కొరకై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, సహాయ కార్యదర్శి ఇసాక్, డివైఎఫ్ఐ నాయకులు శివరాజు, రాజు, లక్పతి, అభిలాష్ , రత్నం సురేష్, సందేశ్, రాకేష్, అక్షయ్, పవన్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23: కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ , మెడిసిటీ (మేడ్చల్ , ఘన్ పూర్ ) ఆధ్వర్యంలో కరీంనగర్ మండలం చమన్ పల్లి లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది . రెండవ రోజున భారీగా ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. చామనపల్లి లో జరుగుతున్న ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు పాల్గొని పలు రకాల వ్యాధిగ్రస్తులకు వైద్య సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉండి, శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు మెరుగైన చికిత్సను అందించడానికి మెడిసిటీ ప్రధాన ఆస్పత్రికి దాదాపు 100 మందిని తరలించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెడిసిటీ హాస్పిటల్ నిర్వాహకులు రవి కిరణ్ రెడ్డి, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, మండల అధికార ప్రతినిధి ధూడం శ్రీనివాస్ , దీకొండ శ్రీనివాస్, దూడం రమేష్, మెడిసిటీ మార్కెటింగ్ టీం కుమారస్వామి, బాబు గౌడ్ ,నాగార్జున, చెరలు తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమకారులు,కళకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వేములవాడ,మార్చి,23, తెలంగాణ పత్రిక. ఆదివారం రోజున వేములవాడ పట్టణం తిప్పాపూర్ బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్యబస్సు యాత్ర ఉద్యమ నాయకులు, ఉద్యమ నాయకురాల్లకు కళాకారులరాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి స్వాగతం పలుకుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు పాటు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, టీవీ ఛానల్ చైర్మన్ వెంగళ భాస్కర్, ఉప అద్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్, వీరస్వామి మీడియా ప్రతినిధి తాదూరి గగన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షరాలు జానకి రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆర్కె భూపాల్, గ్రేటర్ నాయకులు దయానంద్, జగన్ యాదవ్, చారి, 1969 వ సం" ఉద్యమకారుడు కొండస్వామి, సుదర్శన్ రావు యాదవ్, శివకుమార్, నేత. ఫోరం ఆఫీస్ ఇంచార్జి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులందరికీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి ఘనంగా సత్కరించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు ,అనంతరం వేములవాడ రాజన్నకు మొక్కులు చెల్లించారు, తడంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి సమర్పించారు. 21ఏప్రి ల్ 2025తేదీన జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లినరి గోడ పత్రికను ఆవిష్కరణ చేసి యాత్ర ప్రారంభమై అక్కడి నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి రాజన్నకు మొక్కులు చెల్లించి అక్కడే ముగింపు చేసి ఉద్యమకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనైనది. అనంతరం జత్యాల జిల్లా వెళ్తున్నారని కళాకారుల రాష్ట్ర



కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలియజేసారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారుల కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 250 గజాల జాగ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులను అందజేయాలి అలాగే ఉద్యమకారులకు కళాకారులకు నెలనెలకు 25000, రూపాయల గౌరవ వేతనము అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యమకారులు, ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా కళాకారుల న్యాయ సలహ దారులు నేరళ్ళ తిరుమల్ గౌడ్, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య అధ్యక్షులు సావణ పెల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ




కళాకారుల అధ్య క్షులు వారాల దేవయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఫోరం ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ , బుర్రి శంకరయ్య,బొడ్డు నారాయణ, ఆదేపు చందు, గుమ్మడి రాజేశం గౌడ్,మారుపాక శంకర్,ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మినారాయణ ,జిల్లా కోశాధికారి రమేష్ చారి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మహిళ కళాకారుణీల అధ్యక్షురాల్లు.దొంగరి లక్ష్మీరాజం, వేదిరే రవి, పోకల రమేష్, ఎరుపుల దేవయ్య, ఎర్ర దేవయ్య,మొగిలోజి లక్ష్మీరాజం, బిల్లా వెంకట్ నర్సు,వీర్నపల్లి కిషన్ వనం రాజయ్య సుద్దాల దేవయ్య ,వినీత్, పెండ్యాల బాల్రెడ్డి, అక్క పెల్లి లక్ష్మినారాయణ,మహిళా కోలాట కళాకారులు పడిగల స్వప్న, పల్లికొండ గౌతమి పెద్ద మేకల లక్ష్మి పందిరి విజయ 13 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు150 మంది కళాకారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:తిమ్మాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి బోనాల జాతరలో ఆదివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నందగిరి రవీంద్ర చారి, కాలువ మల్లేశం, కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు,బుదారపు శ్రీనివాస్, పోలు రాము, ఎల్లారెడ్డి, రమేష్, తమ్మన వేణి రమేష్ కుమార్ యాదవ్, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

**- గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**- అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర, మార్చి 23 (తెలంగాణ పత్రిక):వేసవికాలంలో చొప్పదండి నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆదివారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ రానున్న వేసవికాలంలో చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారుల తగిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్రాగునీటికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటికి సంబంధించిన చిన్న సమస్య ఉన్న గుర్తించి నివేదికను తయారుచేసి ఇవ్వాలి అనిగ్రామాల్లో అవసరం ఉన్నచోట బావుల త్రవ్వకం, బోర్ వెల్స్ వేయించడం, నూతన పైప్ లైన్లు వేయడం, గేట్ వాల్వులు, పైప్ లైన్లో మరమ్మత్తు చేయడం, బోర్ల ఫ్లషింగ్ వంటి వాటిని పూర్తి చేయడానికి నివేదికను తయారు చేసి ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా చేసింది.రూ 40 వేల కోట్లు ఖర్చు చేసిన, గ్రామాల్లో పూర్తిగా నీటిని సరఫరా చేయలేదు అని తాగునీటి ఎద్దడిని తీర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.





# గౌడ హక్కుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా..



**- గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్**

హుజురాబాద్ మార్చి 23 (తెలంగాణ పత్రిక)గౌడ హక్కుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయమని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గండి రంజిత్ కుమార్ గౌడ్ ను జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్ లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించడమే కాకుండా గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రంజిత్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ దివస్ వేడుకలు...

**- కరీంనగర్లో భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కాకొమురయ్య, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు...**

**- స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా విడిచిన అమరవీరులు**

**- భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్ గురు..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23:భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పట్టణంలోని భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద షహీద్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు లు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



దేశం కోసం , భరతమాతను రక్షించడానికి తమ ప్రాణాల్ని సైతం తృణ ప్రాయంగా విడిచి పెట్టడానికి సిద్ధపడిన ఆ అమరవీరులే భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులనీ , వీరిని 1931 మార్చి 23వ తేదీన లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరి తీశారనీ, . ఈ విప్లవ వీరుల బలిదానానికి చిహ్నంగా మార్చి 23వ తేదీని 'షహీద్ దివస్'గా, అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా దేశమంతా జరుపుకొంటున్నామని తెలిపారు. నాడు బ్రిటిష్ వారి అకృత్యాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. తమను ఉరి తీయవద్దని, ఉరితీస్తే ఈ పుణ్యభూమిని వదలి మా పాదాలు గాలిలో ఉంటాయని, అదే కాల్చి చంపితే భరతమాత ఒడిలో చనిపోతామని కోరుకున్న నిజమైన దేశభక్తులన్నారు. కలిసి ప్రాణ స్నేహితులుగా బ్రతికామని, కలిసి మరణిస్తున్నామని ఉరితాడును ముద్దాడుతూ 'ఇంక్విలాబ్ జిందాబాద్!' అంటూ భరతమాత చెంతకు చేరిన గొప్ప ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు అని కొనియాడారు. ఆ విప్లవవీరుల త్యాగ ఫలితమే మనం నేడు అను భవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్ , మాద వెంకటరెడ్డి , బల్బీర్ సింగ్ , బండ రమణారెడ్డి, చొప్పర్ జయశ్రీ , బండారు గాయత్రి, వరల జ్యోతి,నరేందర్ ,పొన్నం మొండయ్య ,తణుకు సాయి, రాజు , గాజుల వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి ,బొడ్ల శ్రవణ్, వంగ సంపత్, పిట్టల సుమంత్ ,వంశీ అనుదీప్, ధోలీ ఉపేందర్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రసమయిపై సీపీకి సురక్షా, అంకిత్ ఆస్పత్రి ఎండీల ఫిర్యాదు

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 23తమ ఆసుపత్రులపై నిరాధారమైన ఆరోపణలు చేసిన మాజీ ప్రజాప్రతినిధి రసమయి బాలకిషన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భూపాలపల్లి, జమ్మికుంట సురక్షా ఆస్పత్రుల ఎండి హరి ప్రసాద్ రెడ్డి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ ఆదివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారుఈ నెల 16న తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మికుంట, భూపాలపల్లి ప్రాంతాల్లోని సురక్షా హాస్పిటల్, హైదరాబాద్‌లోని అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌పై రసమయి తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. మా ఆస్పత్రుల పై ఎలాంటి నిర్ధారిత ఆధారాలు లేకుండానే, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అక్రమంగా ఎల్.ఓ.సీలు ఇప్పించి ఆర్థిక ప్రయోజనం పొందేలా చేసినట్టు అభియోగాలు మోపారని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్స్ కు మాత్రమే ఎల్ఓసీలు మంజూరు చేస్తోందని, ఏ ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు ఎల్ఓసీలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. సురక్షా హాస్పిటల్, అంకిత్ హాస్పిటల్ లో ఎల్ఓసీ కింద ఏ ఒక్క రోగికి కూడా చికిత్సలు అందించడం జరగలేదనిప్రభుత్వ ఖజానా నుంచి ఎల్.ఓ.సీ ద్వారా మా ఆస్పత్రులు ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగలేదని వారు వివరించారు.వాస్తవాలు ఇలా ఉండగా,



రసమయి బాలకిషన్ మా ఆస్పత్రులపై ఉద్దేశపూర్వకం గా తప్పుడు ఆరోపణలు చేసి మా ఆస్పత్రుల ప్రతిష్టను దిగజార్చారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆసుపత్రులపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపించాల్సిందిగా బహిరంగ లేక విడుదల చేసినప్పటికీ సదరు మాజీ ప్రజా ప్రతినిధి అందించలేదని, తాము ముందుగానేప్రకటించినట్టుగా కరీంనగర్ లోని అక్షయ మీటింగ్ హాల్ లో వేచి ఉన్నప్పటికీ సదరు ప్రజా ప్రతినిధి గాని, ఆయన తరఫున గాని ఎవరూ ఎక్కడికి రాకపోవడంతో రసమయి ఆరోపణలు నిరాధారమైనవిగా భావిస్తూ తగు చర్యల కోసం ఫిర్యాదు చేస్తున్నట్టు హరి ప్రసాద్ రెడ్డి కవ్వంపల్లి అనూరాధ పేర్కొన్నారు.

# మూడపల్లి టెంపుల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పుల్కం మోహన్



చందుర్తి మండలం, మార్చి, 23, తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఈరోజు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన సర్వ సభ్య సమావేశం లో మన గ్రామం లోని నాలుగు దేవాలయాల కు ( శ్రీ రాజ రాజేశ్వర స్వామి, శ్రీ హనుమాన్ దేవాలయం, శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయం, బండ మీది శంకర్ స్వామి, ఆలయం) చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ శ్రీ పుల్కం మోహన్ గారికి అభినందనలు తెలిపిన గోలి తిరుపతి, గ్రామ ప్రజలు.

## నలుపు రంగు క్యారెట్లను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

క్యారెట్లు.. ఈ పేరు చెప్పగానే సహజంగానే చాలా మందికి నారింజ రంగులో ఉండే క్యారెట్లే గుర్తుకు వస్తాయి. కానీ క్యారెట్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. ముఖ్యంగా మనకు నలుపు రంగులో ఉండే క్యారెట్లు కూడా లభిస్తున్నాయి. ఈ క్యారెట్లలోనూ పోషకాలు అధికంగానే ఉంటాయి. వీటి రంగు కారణంగా ఈ క్యారెట్లను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ పోషక విలువలు మాత్రం సాధారణ క్యారెట్ కన్నా నల్ల రంగు క్యారెట్లోనే అధికంగా ఉంటాయి.

నలుపు రంగు క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకుంటుంది.

రోగ నిరోధక శక్తికి..:

నలుపు రంగు క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మాన్ని, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ సమస్యలు లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.

ఈ క్యారెట్లలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం సమస్య నుంచి బయట పడవచ్చు. నలుపు రంగు క్యారెట్లలో పొటాషియం ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## సుఖదేవ్ థాపర్, భగత్ సింగ్, శివరాం రాజగురుల వర్ధంతి సందర్భంగా...

# రక్తదానం చేసిన తెలంగాణ పత్రిక ప్రతినిధి.. తోటి మిత్రులు






**అందోల్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక మర్చి23:** జోగిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదానం కార్యక్రమంలో తెలంగాణ పత్రిక పత్రిక ప్రతినిధి గౌసొద్దీన్ తో పాటు పత్రిక మిత్రుని స్నేహితులు రాజు లక్ష్మణ్, మాణిక్యం, వెంకటేశం, చంద్రయ్య పాల్గొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టేనని, అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఉన్నతమైందని జోగిపేట ఎస్ ఐ పాండు చెప్పుకొచ్చారు.

ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు సుమారుగా 100 మందికి పైనే రక్త దానం చేసినట్టు ఎస్ ఐ పాండు అన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేస్తామని ఎస్ఐ పాండు చెప్పుకొచ్చారు.ఒకవేళ రక్తదానం చేసిన వారికి మూడు నెలల లోపు ఎప్పుడైనా అత్యంత పరిస్థితిలో రక్తం అవసరమైతే ఈ సర్టిఫికెట్ చూపించి వారికి కావాల్సిన రక్తాన్ని తీసుకోవచ్చు అని ఎస్ ఐ పాండు చెప్పుకోవచ్చు.

# నెత్తురోడ్డిన.. రహదారి...

## వేర్వేరు ప్రమాదాలలో ముగ్గురు మృతి...





**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 23:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందారు. స్థానికులు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామ శివారులో తెల్లవారుజామున అశ్వారావుపేట- ఖమ్మం జాతీయ రహదారిపై లారీ, డీసీఎం వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో నాగాలాండ్ రాష్ట్రానికి చెందిన డీసీఎం డ్రైవర్ ఆశిష్ పాలె మృతి చెందాడు. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొని జాతీయ రహదారికి అడ్డంగా ఉండిపోవడంతో ఆరు కిలోమీటర్ల మేర పలు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.

సంఘటనస్థలానికి చేరుకున్న ప్రమాద సమయంలోగాయపడ్డ మరో ముగ్గురినిఆసుపత్రికితరలించి,జెసిబిల సహాయంతో లారీలను పక్కకునెట్టిచ్చారు. ఈప్రమాదం జరిగిన మరో రెండు మూడు గంటల వ్యవధిలోనే గాంధీనగర్ గ్రామం వద్ద మరో రోడ్డు ప్రమాదం జరిగిందిఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు మండలం ముష్టికుంట్ల గ్రామానికిచెందిన అరిసెపల్లి సరస్వతి(65) అరిసెపల్లి కృష్ణ(45) అనే తల్లి కొడుకులు అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం బంధువుల ఇంటికి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం వీరు ప్రయత్నిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తల్లి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు,

ఈప్రమాదాలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రెండుకిలో మీటర్ల వ్యవధిలోఅశ్వారావుపేట-ఖమ్మం జాతీయ రహదారిపై ముగ్గురు మృతి చెందడంతో ఆరహదారిపై ప్రయాణించాలంటే వాహన దారులు భయపడుతున్నారు

# కొల్లగొడుతున్న ప్రకృతి సంపద..?



ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు కొంమంది స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరంతవ్వకాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేక కొందరు, కొన్ని ప్రాంతాలకే అనుమతులు తీసుకొని పలు చోట్ల అక్రమంగా మొరం తవ్వేస్తున్నారు. అధికారుల నిఘా కరువవ్వడంతో వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి సంపదను కొల్లగోదుతున్న మొరం బాకాసుర్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న కోట్లు దండుకొంటున్నారు. ఎత్తయిన గుట్టలతో పాటు సమాంతరంగా ఉన్న గట్టి నేలలను ఇలా దేన్ని వదలకుండా ఇష్టానుసారంగా దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని బోథ్, తలమడుగు, తాంసి, నేరడీగొండ, భీంపూర్‌బేలా, జైనథ్, అదిలాబాద్ రూరల్ మండలంలోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో అక్రమ దందా కొనసాగుతున్నాయి. అక్రమంగ మొరం దందా చేస్తున్న వ్యాపారులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. చెట్లు పుట్టలే కాదు పెద్దపెద్ద గుట్టలను సైతం వదలడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అక్రమంగా మొరం తవ్వేస్తూ నెల మట్టం చేసేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల మండలాల్లో మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి.

# చిన్నప్పుడే లైంగిక వేధింపులు..



తమిళ సినీ ప్రముఖ నటి, నటుడు శరత్‌కుమార్ కుమార్తె వరలక్ష్మి తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఒకప్పుడు హీరోయిన్‌గా నటించిన ఈమె ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తెలుగు, తమిళ భాషలలో నటిస్తుంది. శింబు సరసన బోడ బోడి చిత్రంలో నటించడం ద్వారా తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు తనమొదటి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేస్తున్న వరలక్ష్మి ఇటీవల తన ఖాతాలో పలు హిట్స్ వేసుకుంది. గతేడాది హనుమాన్, రాయన్,మ్యాక్స్ వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ చిన్నది ఈ ఏడాది ప్రారంభంలోనే మదగజరాజాతో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం విజయ్ దళపతి జన నాయగన్ మూవీలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇక సినిమాలతో పాటు పలు టీవీ షోలకి న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తుంది. అయితే తాజాగా ఓ తమిళ టీవీ షోకి హాజరైన వరలక్ష్మి తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. టీవీ షోలో భాగంగా ఒక లేడీ కంటెస్టెంట్ తన జీవితంలో ఎదురైన వేధింపుల గురించి చెబుతూ కన్నీళ్లు పెట్టుకోగా, వెంటనే వరలక్ష్మి కూడా చిన్నతనంలో తనకు ఎదురైన చేదు అనుభవాల గురించి చెప్పుకొచ్చింది. తాను కూడా చిన్నతనంలో లైంగిక వేధింపుల బారిన పడ్డాను. నీది నాది ఒకటే కథ అంటూ కన్నీళ్లు పెట్టుకుంది వరలక్ష్మి శరత్ కుమార్. ఆమె చేసిన కామెంట్స్‌కి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. స్టార్ నటుడి కూతురైన వరలక్ష్మి లైంగిక వేధింపుల బారిన పడడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది.

ఇక అద్భుతమైన నటనా కౌశలంతో పేరు తెచ్చుకున్న వరలక్ష్మి విలన్ పాత్రలతో ఎంతగానో అలరించింది.కొన్ని రోజుల క్రితం, ముంబైకి చెందిన నికోలయ్‌తో వివాహం జరిగింది. నటి వరలక్ష్మి చిరకాల ప్రియుడు నికోలయ్ ముంబైకి చెందిన వ్యాపారవేత్త. ప్రస్తుతం ఈ జంట చాలా అన్యోన్యంగా ఉంటున్నారు.

# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్




సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామతన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి.

అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది.

అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధిచెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరిహర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది.

# డ్రెస్ మార్చుకుంటుంటే అనుమతి లేకుండా వచ్చి డోర్ తీసాడు..



టాలీవుడ్‌లో ఒక్క సినిమాతోనే సంచలనం రేపిన హీరోయిన్స్ చాలా మందే ఉన్నారు. వారిలో షాలిని పాండే ఒకరు. అర్జున్ రెడ్డి సినిమాతో ఒక్కసారిగా హైలైట్ అయిన షాలిని పాండే ఆ తర్వాత మళ్లీ అలాంటి హిట్ అందుకోలేదు. అర్జున్ రెడ్డి సినిమాలో అటు హీరోవిజయ్ దేవరకొండ ఇటు షాలిని పాండే ఇద్దరు కూడా కావల్సినంత కంటెంట్ ఇచ్చారు. అప్పటికీ షాలిని పాండే తెలుగు ఆడియెన్స్ కి అంతగా పరిచయం లేదు. కాని అర్జున్ రెడ్డిలో ప్రీతి అనే పాత్రతో మాత్రం అందరిని ఆకట్టుకుంది.ఈ సినిమా తర్వాత షాలిని పాండే పలు సినిమాలలో నటించిన కూడా ఒక్క మూవీ కూడా పెద్ద విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు కూడా కరువయ్యాయి.హిందీలో వరుస అవకాశాలు అందుకుంటున్న ఈచిన్నది ఓఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది.' డబ్బా కార్టెల్' ప్రమోషన్స్‌లో భాగంగా షాలినీ పాండే మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో నేను సౌత్ సినిమా చేశాను.

ఆ సమయంలో డైరెక్టర్ ప్రవర్తన వలన చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది.కారవాన్‌లో నేను డ్రెస్ మార్చుకుంటున్న సమయంలో నా అనుమతి లేకుండానే అతడు డోర్ తీశాడు. నాకు కోపం వచ్చి వెంటనే ఆయనపై కే కలు వేయడం స్టార్ట్ చేశాను..అప్పుడు అక్కడి నుండివెళ్లిపోయాడు.అప్పుడు అలా కోప్పడకూడదని నా చుట్టు పక్కన వాళ్లు అన్నారు. కాని నాకుమాత్రం చేను చేసింది కరెక్టే అనిపించింది.ఆ సంఘటన తర్వాత మళ్లీ నాకు అలాంటి ఇన్సిడెంట్స్ ఎదురు కాలేదు. ఒకవేళ అలాంటి సిట్యువేషన్స్ వచ్చిన కూడా

కోప్పడకుండా వారికి ఎలాంటి సమాధానం చెప్పాలో నేను తెలుసుకున్నాను అని షాలిని పాండే చెప్పుకొచ్చింది. ప్రస్తుతంఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక షాలిని పాండే పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే ఆమె మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో నివసించింది. అక్కడే ఇంజనీరింగ్ చదివింది. ఆ సమయంలో నటనపై ఆసక్తితో స్టేజ్ డ్రామాలు వేసింది. ఆ తర్వాత సినిమాలలోకి వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## కార్మిక నేత 'సంగీత' ముందస్తు అరెస్ట్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 23: మిడ్ డే మీల్స్ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఇసంపెల్లి సంగీత ను ఆదివారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..ఆ సంఘంనేడు(సోమవారం)చలో హైదరాబాద్ తలపెట్టిన దృష్ట్యా అదుపులోకి తీసుకున్నారు. శాంతియుతంగా తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి చలో హైదరాబాద్ చేపడితే అరెస్టు చేయడం తమ హక్కులను కాలరాయడమేనని సంగీత అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లలన్ని విడుదల చేసి,సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీసోమేశ్వర ఆలయానికి వెండి వస్తువులు సమర్పించిన భక్తుడు



పాలకుర్తి,మార్చి23(తెలంగాణ పత్రిక):పాలకుర్తి: శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబును భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో అభిషేకం నిర్వహించడానికి హనుమకొండ కు చెందిన భక్తుడు నాంపల్లి మదనాచారి, లత, కుటుంబ సభ్యులు ప్రణీత్, నిహారిక, ప్రభాత్,రుషిత దంపతులు రూ. 4,22,704 విలువైన 2 కేజీల 981 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేసిన వెండి గంగాళం, అష్టలక్ష్మి వెండి చెంబును ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.

## గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు...

వరంగల్ జిల్లా మార్చి 23 (తెలంగాణ పత్రిక) వరంగల్ : సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి. ఐ టి ఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం ,యం బి ఏ. యం సి ఏ బి టెక్ చదివి ఉన్నవాళ్లు అర్హులుగా తెలిపారు. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆగని మట్టి అక్రమ రవాణా పట్టించుకోని అధికారులు



డోర్నకల్ మార్చి 23 (తెలంగాణ పత్రిక) నర్సింహులపేట చెరువులో దోచుకున్నోడికి దోచుకున్నంత, దాచుకున్నోడికి దాచుకున్నంత, అన్నట్టుగా అక్రమ మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండటంతో ఇటుక బట్టీల వ్యాపారులు పండుగ చేసుకుంటున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు"గా పది ట్రాక్టర్లు, జెసిబిలతో చెరువును గుల్ల చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టరుకు రూ.900 వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి "చెరువుకు గండి పడక ముందే కట్టడి చేయకపోతే, కాకి గుడ్డుకు కూడా చోటు ఉండదు" అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆశయ సాధనకు కృషి చేయాలి.. సిపిఎం సైదులు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 23: దోపిడీ అసమానతలు లేని సమాజం కోసం యోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల అధ్యక్షులు ఇసంపెల్లి సైదులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ వర్ధంతిని నెల్లికుదురులో సిపిఎం ఆధ్వర్యాన అమరులకు నివాళు లర్పించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్చ్ వెంకన్న చంద్రయ్య వీరమల్లు యాకయ్య బిక్షం వెంకన్న రవి పాల్గొన్నారు.

# పసి హృదయానికి... ఆర్థిక భరోసా

### - 8ఏళ్ల చిన్నారి గుండె ఆపరేషన్ చికిత్స కు 2లక్షల ఎల్ ఓసి అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోతులు ఆడే నిరుపేద కుటుంబం లత-రమేష్ ల కూతురు గుండె సమస్య రాగ గుండె ఆపరేషన్ చేయాలనీ వైద్యులు సూచించారు. ఆపరేషన్ కు చాలా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావుకు కలసి తమ బిడ్డ ఆరోగ్యానికి అండగా నిలవాలని కోరారు. ఇందుకు హరీష్ రావు నిమ్స్ ఆసుపత్రిలో మాట్లాడి ఎల్ఓసి కి అప్లై చేయాలని చెప్పారు. ఈ మేరకు సీఎం సహాయ నిది ఎల్ ఓసి రూ.2 లక్షల మంజూరు అయిందని... మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పసి హృదయనికి జన హృదయుడు ఆర్థిక భరోసా నీచ్చాడని కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు హరీష్ రావుకు ధన్యవాదములు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం... రైతు వ్యతిరేకి

### - తన్నీరు హరీశ్ రావు,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే



చిన్నకోడూరు, మార్చి 23 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి పంట మొత్తం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ఆదివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి అరు క్వింటాళ్ళ కందులు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు పండించిన కందులను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా జొన్నలు పండుతాయని తెలిపారు. రైతులు పండించిన జొన్నలు, కందులు, మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు పంటల దాన్యం పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి వీడాలని కోరారు. పూర్తి స్థాయిలో పంటలను కొనకుండా కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లో తిరుగుతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలోని వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో విద్యుత్ మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు లో వోల్టేజ్ లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క మోటార్ కూడా కాలిపోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని పంటలు పుష్కలంగా పండుతున్నాయంటే అది కేసీఆర్ పుణ్యం, కాళేశ్వరం పుణ్యమేనని తెలిపారు.

## కార్పొరేట్ అనుకూల వినాశనకర విధానాలకు

# ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయం

### - మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట మార్చి 23 (తెలంగాణ పత్రిక) స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమని ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి**

విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

## రేపోని గ్రామంలో అక్రమ కలప దందా

# పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

డోర్నకల్ మార్చి 23 (తెలంగాణ పత్రిక):మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట,దంతాలపల్లి మండలాలలో విచ్చలవిడిగా అక్రమ కల్ప రవాణా జరుగుతుంది.కనీసం రోజుకు 10 ట్రాక్టర్ల అక్రమ కల్ప రవాణా జరుగుతుంటే ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తన్నట్టు వ్యవహరిస్తున్నారు. దంతాల పెల్లి ,నరసింహుల పేట మండలాలలో అక్రమార్కులు చెట్లను నరికి దంతాలపల్లి మండలం బీర్ శెట్టి గూడెం మీదగా రేపోనీ నుంచి సూర్యాపేట జిల్లాకు అక్రమ కల్పన తరలిస్తున్నారు. ఈ అక్రమ కలపను రవాణా చేసి బోగ్గు తయారు చేస్తున్నారు.ఒక చెట్టు పెంచి పెద్ద చేయాలంటే సంవత్సరంలో సమయం పడుతుంది కానీ అదే చెట్టుని నరకాలంటే మాత్రం అక్రమార్కులకు ఒక రోజు చాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లు నాటాలి వాటినే సురక్షించాలని ప్రతి సంవత్సరము మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్షలాది రూపాయలు ఖర్చులు చేస్తున్నారు చట్టం అమల్లో ఉన్నప్పటికీ చెట్లు నరికిన అలాంటి వాటి పట్ల సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం కన్నెత్తి చూడడం లేదని మండల ప్రజల్లో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమార్కులు చెట్లను నరికి డబ్బులు సంపాదించుకునే పనిలో ఉన్నారు. రహదారుల వెంట ఉన్న చెట్లను సైతం వదలని అక్రమార్కులు.వేప చెట్లు,తుమ్మ చెట్లు,మర్రి చెట్లు రకరకాల చెట్లను బ్రతకకుండా నరికి డబ్బులు సంపాదించుకుంటున్నారు.తయారు చేస్తున్నారు.ఒక చెట్టు పెంచి పెద్ద చేయాలంటే సంవత్సరంలో సమయం పడుతుంది కానీ అదే చెట్టుని నరకాలంటే మాత్రం అక్రమార్కులకు ఒక రోజు చాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లు నాటాలి వాటినే సురక్షించాలని ప్రతి సంవత్సరము



మొక్కలు వాళ్ల స్వార్థం కోసం డబ్బులు సంపాదించుకునే పనిలో పడుతున్నారో అక్రమ కల్పదారులు. మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దగా కావాలంటే ఏళ్లు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి కానీ పెద్ద పెద్ద చెట్లను నరకడం పర్యావరణానికి వాటిల్లుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ప్రజా సంరక్షణ పట్ల చొరవ చూపడం లేదని ప్రజల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెట్లను నరకకుండా నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మండల ప్రజలు సంబంధిత శాఖల అధికారులను ,కలెక్టర్ ను మండల ప్రజలు కోరుతున్నారు.

## భళా..కృషీవలా.! 'వెంకన్న పటేల్' కు ఉగాది పురస్కారం..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 23: మండలం లోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన ఆదర్శ సహజ రైతు పెండెం వెంకన్న పటేల్ కు జె.బి.డి అగ్రికల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఉగాది- 2025 సం.పురస్కారం లభించింది.భూపాలపల్లి జిల్లా గూడెప్పాడు లో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకన్నపేటకు ఆ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు,ప్రభృతుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం,పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.రైతుల ఆదాయం పెరగాలి,ప్రజల ఆరోగ్యం కాపాడాలనే నినాదంతో గో-ఆధారి ప్రకృతి వ్యవసాయ సాగును ప్రోత్సహిస్తూ తాను సైతం చేస్తున్న దృష్ట్యా సంబంధిత పురస్కారం వెంకన్న పటేల్ కు అందజేశారు.ఈ సందర్భంగా సేంద్రియ రైతు వెంకన్న మాట్లాడుతూ.. గో ఆధారిత వ్యవసాయం మానవాళికి ఎంతో ఉపయోగమని, తనకు పురస్కారం లభించడంతో సేంద్రీయ సాగుపై మరింత బాధ్యత పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారులకు ఎస్సై లింగారెడ్డి ఫ్రూట్ జ్యూస్ అందజేత ....



పాలకుర్తి,మార్చి23(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామంలో ఎస్సై మేకల లింగారెడ్డి కరాటే నేర్చుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్ , బిస్కెట్ ప్యాకెట్లను అందించడం జరిగింది.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ దేవేందర్ మాట్లాడుతూ ఎస్సై లింగారెడ్డి దాతృత్వాన్ని కొనియాడినారు. పిల్లల ఆనందానికి అవధులు లేవు. ఎస్సై రంగారెడ్డి సేవలను ప్రజలు కొనియాడుతున్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన మండల అధ్యక్షులుగా బేజిగం నాగరాజు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,23(తెలంగాణ పత్రిక,):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు స్థానిక అమ్మ గార్డెన్ లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎన్నికలను నిర్వహించడం జరిగింది. మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడుగా బెజిగం నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా గుండ బిక్షపతి, బజ్జూరి వీరన్న, కోశాధికారిగా బజ్జూరి వీరరాఘవులు, మండల యూత్ అధ్యక్షునిగా పుల్లూరి సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి శ్రీరామ్, కోశాధికారిగా దుగ్గిశెట్టి ప్రదీప్, సహాయ కార్యదర్శిగా సుద్దాల నారాయణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన బేజిగం నాగరాజు మాట్లాడుతూ. మండలంలోని ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా నాయకులతో కలసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్, కోశాధికారి గర్రెపల్లి అనిల్ కుమార్, మజ్జూరి రాఘవులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తి తీర్చిన విశ్రాంతి ఆర్టీసీ డ్రైవర్




కల్లూరు మార్చి 23 (తెలంగాణ పత్రిక): కల్లూరు నూతన బస్టాండ్ లో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ యంగల వెంకటేశ్వర్లు(వై వీలు) తన సొంత డబ్బులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రయాణికుల మన్ననలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటం వల్ల నా వంతుగా బస్టాండ్ లఉన్న ప్రయాణికుల కోసం, వారి దాహార్తి తీర్చడం కోసం వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల దాహార్తి తీర్చిన వైవీలు ను ప్రయాణికులు స్థానికులు అభినందించారు.

# దుర్భరమైన జీవితాలను గడుపుతున్న రేషన్ డీలర్లు

**- ఏం.ఎల్.ఏస్ పాయింట్ నుండి తూకం వేయకుండా పంపిణీ చేస్తున్న బియ్యం- జయశంకర్ జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య భత్తుల రమేష్ బాబు కార్యవర్గం**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,22 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు చాలీచాలని కమిషన్తో దుర్భరమైన జీవితం గడుపుతూ కుటుంబాన్ని పోషించలేక అనేకమంది డీలర్లు ఆత్మహత్య చేసుకున్న డీలర్లు చాలామంది ఉన్నారు అంతేకాకుండా రేషన్ బియ్యం పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం నుండి డీలర్ దుకాణంకు వచ్చేసరికి ఒక్కొక్క బస్తకు నాలుగు నుండి ఐదు కిలోల బియ్యం తక్కువ రావడం ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇన్చార్జిని నిలదీస్తే ఇది రాష్ట్ర నుండి ఉన్నటువంటి పాలసీ అని దాటివేస్తూన్నాడు. మేము ఏ విధంగానైతే రేషన్ కార్డు హెూల్డర్లకు బయోమెట్రిక్ లో తంబు వేస్తే వారి యొక్క బియ్యం ఏ విధంగా కట్ అవుతున్నాయో అదేవిధంగా విధంగా రేషన్ షాపు డీలర్లకు కూడా ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి మేము తంబు పెడితే మా యొక్క కోట వచ్చే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఆ బియ్యాన్ని వెంటనే మాకు సరఫరా చేయకుండా మేము తంబు పెట్టి వచ్చిన తర్వాత మరసటి రోజు బస్తాల లెక్కన ఒక బస్తా 50 కిలోల చొప్పున అని లెక్క గట్టి మాకు పంపించడం జరుగుతుంది ఇలా పంపడం వల్ల ఒక్కొక బస్తా రంధ్రాలు పోయి మూడు నుంచి నాలుగు కిలోల బియ్యం తూకంలో తక్కువ రావడం జరుగుతుంది. తక్కువగా రావడం వల్ల 100 క్వింటాలు ఉన్న రేషన్ షాప్ డీలర్కు నాలుగు నుంచి మూడు క్వింటాళ్ల బియ్యం తక్కువ రావడం జరుగుతుంది. కావున ప్రభుత్వము, అధికారులు ఈ విషయాన్ని గమనించి మాకు తూకంలో తక్కువ రాకుండా పంపిణీ చేయవలసిన విధంగా చర్యలు తీసుకుంటారని కోరుకుంటూన్నాం.

**దుమ్ము దూళితో అనారోగ్యానికి గురవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలు**

ప్రభుత్వం మాకు ఆథరైజేషన్ ఇచ్చే ముందు మా యొక్క ఇంటి నెంబర్లు ఆర్థరైజేషన్లో వేయడం జరుగుతుంది. ఆర్థరైజేషన్లో ఏ ఇంటి నెంబర్ అయితే ఉంటుందో ఆ ఇంటి నెంబర్ లో మాత్రమే బియ్యం వేసి పంపిన చేయాలి. అలా చేయడంవల్ల రేషన్ బియ్యం లో దుమ్ము, దూళ్లి అంతా ఇంటిలో కలిసి కుటుంబంలో వ్యక్తులు దగ్గు దమ్ముతో టీబి షోకి చనిపోయిన డీలర్లు, కుటుంబ సభ్యులు ఉన్నారు కావున ప్రభుత్వము మాకు ఊరిలో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా స్థలాన్ని కేటాయించి మాకు ఒక రూమును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం.

**చాలీచాలని కమిషన్ తో కుటుంబాన్ని పోషించలేకపోతున్నాం**

ప్రభుత్వం చేపట్టే అటువంటి పథకాలను ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి అండగా ఉంటున్నాం. కానీ ప్రభుత్వం మాకిచ్చేటువంటి కమిషన్ క్వింటాకు 140 రూపాయల చొప్పున ఇస్తుంది 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్న డీలర్లకు ఫోర్ టేబుల్ టి ఉండడం వలన 70 క్వింటాల నుండి 80 క్వింటాల వరకు మాత్రమే బియ్యం సరఫరా అవుతున్నాయి ఇలా 80 క్వింటాలకు 11200 రూపాయలు మాత్రమే కమిషన్ రావడం జరుగుతుంది. అంతేకాకుండా 60 క్వింటాల లోపు ఉన్న డీలర్లు 100కు 90 శాతం మంది డీలర్లు ఉన్నారు. వారిలో 50 కింటల బియ్యం మాత్రమే సరఫరా జరుగుతుంది. 50 క్వింటాలకు ?7,000 మాత్రమే కమిషన్ రావడం జరుగుతుంది కావున ఈ చాలీచాలని కమిషన్తో కుటుంబాన్ని పోషించుకోలేక అనేకమంది డీలర్లు సతమతమవుతూ అప్పుల పాలవుతున్నారు. కావున ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గమనించి డీలర్లకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరుకుంటున్నాం.

**రేషన్ డీలర్లకు కనీస గౌరవేతనము రూ 30000 గౌరవేతనము ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలి**

సమాజంలో రేషన్ డీలర్లు బ్రతుకులు మారాలంటే, కుటుంబాన్ని పోషించుకోవాలంటే ఆత్మగౌరావన్ని పెంపొందించుకోవాలంటే కనీస గౌరవ వేతనం 30000 ఇవ్వాలనీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.

**హమాలీ దిగుమతి ఖర్చులు ప్రభుత్వమే భరించాలి**

ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి బియ్యం అక్కడి అమాలి కార్మికులు లోడ్ చేయగా దిగుమతికి వేరే హమాలీలు వచ్చి ఒక్కొక్క బస్తకు 12 రూపాయల చొప్పున దిగుమతి ఖర్చులు వసూలు చేస్తున్నారు. కావున దిగుమతి ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించి మమ్మల్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాం.

**ప్రభుత్వం మాకు ఇచ్చే కమిషన్ సకాలంలో ఇవ్వడం లేదు**

కరోనా సమయము నుండి బియ్యం ప్రభుత్వం ఫ్రీగా ఇవ్వడం వల్ల మాకు కమిషన్ సకాలంలో రావడం లేదు కరోనా కన్నా ముందు మేము డీడీ తీసి ఆర్ ఓ కు పంపేవాళ్ళం అప్పుడు ఏ నెల కమిషన్ ఆ నెల మేము బియ్యం ఇవ్వడం వలన కమిషన్ వచ్చేది కానీ ప్రభుత్వము ఫ్రీ రైస్ ఇవ్వటం వలన ఒక నెల కమిషన్ ఒక నెలలో పడుతుంది. కావున ప్రభుత్వము మాకు ఏ నెల కమిషన్ ఆ నెలకే పడే విధంగా చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాం.

**ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి మాకు గన్ని వేటు ఇవ్వడం లేదు**

ఎంఎల్ఎస్ పాయింట్ నుండి బస్తాల లెక్క చొప్పున బియ్యాన్ని మాత్రమే వేస్తున్నారు తప్ప ఆ సంచి బరువును కట్టివ్వడం లేదు ఒక్క సంచి 600 గ్రాముల నుండి 700 గ్రాములు ఉంటుంది. కావున గన్ని వేటు ఇవ్వక పోవడం వలన డీలర్లకు తూకంలో తక్కువ రావడం జరుగుతుంది. 100 క్వింటాళ్ల బియ్యం ఉన్న డీలర్ కు 60 కిలోల నుండి 70 కిలోల బియ్యము తూకంలో తక్కువ వస్తున్నాయి కావున ఎంఎల్ఏ పాయింట్ నుండి డీలర్లకు గన్నివేటి కట్టించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాం.

**ఫోర్టేబులిటి అంటే పక్క రేషన్ షాప్ డీలరు బియ్యాన్ని మన షాపులో ఇవ్వడమా!**

కొందరు డీలర్లు కమీషన్కు కక్కుర్తి పడి లేదా బియ్యం కొంటున్న డీలర్లు ఎవరైనా సరే కార్డు పట్టుకొని వస్తే తంబు పెట్టించుకుంటున్నారు. ఏమన్నా అంటే ఫోర్ టేబుల్ టీ ఉంది కదా మా దగ్గరికి వస్తే ఇస్తున్నాం అంటున్నారు. ఇది సమంజసమా! ఏ షాపులోనైతే కార్డులు ఉంటాయో ఆ షాప్ దగ్గరికి పోయి తీసుకోవాలి కానీ ప్రభుత్వము మనకు ఒక అవకాశాన్ని కల్పించింది అదేమిటంటే ఈరోజు హైదరాబాదులో బ్రతకడానికి పోయినటువంటి వారు కూడా అక్కడే బియ్యాన్ని తీసుకునే విధంగా అవకాశాన్ని కల్పించింది ఎందుకంటే వారు వారి ఊర్లో రేషన్ కార్డు ఉంది కాబట్టి వారు అక్కడినుండి జీవనోపాధి కొరకు వెళ్లి పోయినారు కాబట్టి వారికి అక్కడే బియ్యం తీసుకోవడానికి అవకాశం కల్పించింది.కానీ కొంతమంది డీలర్లు ఈ యొక్క అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ఎదుటి డీలర్ యొక్క పుట్టగొడుతున్నాడు.ఇది సమంజసం కాదు ఫోర్ టేబుల్ టి అంటే వేరే ప్రాంతం నుంచి వేరే జిల్లా నుంచి వేరే మండలం నుంచి మన గ్రామంలో బ్రతకడానికి వచ్చినటువంటి వారికి మాత్రమే బియ్యాన్ని ఇవ్వాలి కానీ ప్రభుత్వం ఫోర్ టేబుల్ టీ కోట లేకున్నా వారు ఇది ఫోర్ టేబుల్ అని బియ్యాన్ని ఇస్తున్నారు దయచేసి రేషన్ షాప్ డీలర్లు ఫోర్ టేబుల్ టీ పెట్టుకున్న కోటా డీలర్లు మాత్రమే బియ్యన్ని సరఫరా చేయాలి కానీ అది ఫోర్ టేబుల్ టి కాదు. కావున ఇట్టి విషయాన్ని గమనించగలరు తోటి డీలర్ యొక్క పొట్ట కొట్టకండి ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. వేరే ప్రాంతం నుంచి ఎంతమంది రేషన్ కార్డులు పట్టుకొని వస్తారో వారి కోట ఎంత అవుతుందో దాని ప్రకారం ఫోర్ టేబుల్ పెట్టించుకుని వారికి బియ్యం సరఫరా చేయాలి. కానీ ఒకే ఊరిలో రెండు రేషన్ షాపు ఉంటే ఏ షాపులో కార్డులను ఆ షాప్ లోనే బియ్యాన్ని సరఫరా చేయాలి. ఎందుకంటే ఒకటవ తారీఖు నుండి బియ్యం సరఫరా మొదలవుతే మినిమం 20 నుంచి 22 రోజులు బియ్యం ఇవ్వడానికి సిగ్నల్ ఉంటుంది. కార్డు హెూల్డరు వారు ఏదైనా ఫంక్షన్కు వెళ్లిన ఎటు పోయిన 22 రోజులు అక్కడే ఉండరు కదా ఇట్టి విషయాన్ని మనం తోటి డీలర్లు అందరు గమనించుకోవాలని కోరుకుంటున్నాను. కావున అలాంటి డీలర్ల పైన అది అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్నాను.

**రేషన్ షాప్ డీలరు చనిపోతే ప్రభుత్వము 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి**

రేషన్ షాప్ డీలరు దుమ్ము దూళితో ఊపిరితిత్తులు కరాబాయి టీబీ సోకి చాలామంది డీలర్లు చనిపోతున్నారు. కావున అలాంటివారికి ప్రభుత్వం నుండి వారి కుటుంబాల కోసం , వారి జీవనోపాధి కోసం 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి. అంతేకాకుండా కరోనా సమయంలో చాలామంది డీలర్లు కరుణతో చనిపోవడం జరిగింది. అలాంటి వారికి ఇప్పటివరకు కూడా ప్రభుత్వం తరఫున ఎక్స్గ్రేషియా ఇస్తామని ప్రకటించారు తప్ప ఇప్పటివరకు కూడా ఇవ్వలేదు కావున అలాంటి వారిని గుర్తించి వెంటనే వారి కుటుంబాల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

**రేషన్ షాప్ డీలర్లు ఎట్టి పరిస్థితుల్లో బియ్యాన్ని కార్డు హెూల్డర్ దగ్గర నుంచి కొనుగోలు చేయవద్దు**

మనదేశంలో చాలామంది నిరుపేదలు అన్నం దొరకగా అలమటిస్తూ కొన్ని లక్షల మంది చనిపోతున్నారు. కావున రేషన్ డీలర్లమైన మనము ప్రభుత్వం మనకు ఒక అవకాశాన్ని కల్పించింది ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి నిరుపేదలకు, పేదలకు బియ్యం పంపిణీ చేసే విధంగా అలాంటి అవకాశాన్ని మన డీలర్లకు కల్పించింది కావున ఇట్టి విషయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వాన్ని కి అండగా ఉంటూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఏ కార్యక్రమం అయినా ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వం చేపట్టిన ఏ కార్యక్రమం అయినా విజయవంతం చేస్తున్నాం కాబట్టి పేదలు తినే అటువంటి బియ్యాన్ని డీలర్లే కొని కొంతమంది వ్యాపారులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్టుగా తెలిసింది. కావున దయచేసి డీలర్లు అటువంటి పాపాన్ని ఒడుగట్టుకోకండి బియ్యం కొనే డీలర్లు ఎవరైనా ఉంటే ఇకనుంచైనా బియ్యం తీసుకోకండి. నిజమే మనకు చాలా ఇబ్బందులు ఉన్నాయి అయినప్పటికీ అధికారులతో కొట్లాడుదాం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్దాం కానీ ఇలాంటి పాపాన్ని మూట కట్టుకోకండి ఒకవేళ అలాంటివారు కనుక ఉన్నట్లయితే వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.



**రేషన్ షాపు డీలర్ల కుటుంబాలకు ఆరోగ్య భీమాను కల్పించాలి**

రేషన్ షాప్ డీలర్లు అతడు నివసించే ఇంట్లో బియ్యం వేసుకొని బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. అలాంటి సందర్భంలో దుమ్ము దూళితో అనారోగ్యానికి గురై ఆరోగ్యం క్షీణించిపోయి ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేకపోతున్నారు కావున కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే విధంగా ప్రభుత్వము రేషన్ షాప్ డీలర్లకు కుటుంబఆరోగ్య భీమాను ప్రకటించాలి.

**సామాజికవేత్తలు, పార్టీ శ్రేణులు మాకు అండగా ఉండాలి**

రేషన్ డీలర్లు కు పైన తెలిపిన విధంగా ఇవన్నీ కష్టాలు ఉన్నాయి కావున సామాజికవేత్తలు పార్టీ శ్రేణులు మాకు అండగా ఉండి మాకు సహకరిస్తారని కోరుకుంటున్నాం కానీ కొంతమంది సామాజికవేత్తలు పార్టీ శ్రేణులు మాపై దృశప్రచారం చేస్తూ పేపర్ స్టేట్మెంట్లు రాస్తూ ఎవరో ఒకరిద్దరూచేసిన తప్పులకు మమ్మల్ని అందర్నీబాధ్యులను చేస్తూ వ్యవస్థనే తప్పు అంటున్నారు. ఎవరైతే తప్పు చేస్తారో వారి పైన చర్యలు తీసుకునే విధంగా అధికారుల తెలియజేసి వారిపై కఠినమైన చర్య తీసుకునే విధంగా అంతేకాకుండా కార్డు హెూల్డర్లు 100కు 20% శాతం మాత్రమే ఈ బియ్యాన్ని తింటున్నారు కానీ 80% శాతం కార్డు హెూల్డర్లు ఈ బియ్యాన్ని అమ్ముకొని నిత్యవసర వస్తువులు తెచ్చుకుంటున్నారు మరి కొంతమంది పశువులకు దానగా వేస్తున్నారు. కావున ప్రభుత్వము ఎలక్షన్స్ ముందు సన్న బియ్యం ప్రకటించడం జరిగింది. కావున ప్రభుత్వము సన్నబియ్యం ఇవ్వడానికి కూడా సన్నద్ధమైంది సన్నబియ్యం ఇచ్చినట్లయితే ప్రతి ఒక్కరూ బియ్యాన్ని తింటారు. కావున ప్రతి గింజలు కూడా పేదలకు అందే విధంగా రేషన్ షాప్ డీలర్లు చూడాలి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వము అధికారులు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ఉండాలి అంటే డీలర్లకు ఉన్న సమస్యలన్నీ కూడా తీర్చే విధంగా చర్యలు చేపడతారని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.

# అమరుల త్యాగాలతో భారతావని కదం తొక్కింది

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

పినపాక, మార్చి 23(తెలంగాణ పత్రిక):అమరుల త్యాగాలతో భారతావని కదం తొక్కిందని, తొంభై నాలుగు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ,ఎప్పటికీ నిరంతర స్ఫూర్తి షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల పోరాటం ప్రజల మనసుల్లో నిలిచి ఉందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. మార్చి 23 ఒక స్ఫూర్తి రోజని, షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల అమరత్వం పొందిన రోజున పురస్కరించుకొని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో వందల మంది పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ యువతకు ఇచ్చిన పోరాట స్ఫూర్తి దేశపు మార్పులో బాటలు వేయడమే భగత్ కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. భారత దేశ



ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చాలని ఇంక్విలాబ్ జిందాబాద్ పిలుపునిచ్చిన వ్యక్తి భగత్ అని,ఈ నినాదం నిరంతరం ఈ నేల మీద ధ్వనిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, దడిగల వెంకన్న,నట్టి శంకరయ్య, వందలాది మంది సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

# కాగిత రహిత సేవలకు శ్రీకారం



కొత్తగూడెం : పర్యావరణ హితానికి సింగరేణి పలు కార్యక్రమా లను చేపడుతోంది. ఉపరితల గనుల కోసం అడవులను తొలగిస్తూ, భూగర్భంలో ఉత్పత్తిని వెలికితీస్తూ అనివార్యంగా పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న ఆ సంస్థ.. మరోవైపు సాధ్యమైనంత మేర పచ్చదనం పెంపు, కాలుష్య నివారణ చర్యలు చేపడుతోంది. మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. పర్యావరణ హిత చర్యల్లో భాగంగా 'కాగిత రహిత సేవలకు' తాజాగా నాంది పలికింది. ఇందులో భాగంగా త్రీఇంక్లైన్లో ఏర్పాటైన ఏరియా జీఎం కార్యాలయంలో తొలిసారిగా ఈ సేవలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ప్రత్యేకంగా 'శాప్' తదితర సాఫ్ట్వేర్ను అభివృద్ధిపరుస్తున్న యాజమాన్యం ఉద్యోగులకు శిక్షణ ఇస్తోంది. కొత్తగూడెంలో రూ.2 కోట్లతో కొత్తగా ఏరియా జీఎం కార్యాలయం నిర్మించారు. ఏరియా పరిధిలోని అన్ని కార్యాలయాలు, గనులు దీనికి అనుసంధానమై ఉంటాయి. ఎలాంటి సమాచార లోపం లేకుండా పనులు కొనసాగించే ఉద్దేశంతో డిజిటలైజ్డ్ కార్యాలయంగా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యోగుల హాజరు నుంచి జీఎం స్థాయి అధికారి వరకు జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇక ఆన్లైన్లో.. కాగితం ముక్కతో పని లేకుండా నిర్వహిస్తారు. దీంతో ఎక్కడేం జరుగుతుందో జీఎం కార్యాలయం నుంచి క్షణాల్లో పర్యవేక్షించే వెసులుబాటు ఏర్పడుతుంది. సమాచార జాప్యం, లోపం వంటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో ఈ విధానాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది.మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. పర్యావరణ హిత చర్యల్లో భాగంగా 'కాగిత రహిత సేవలకు' తాజాగా నాంది పలికింది.'శాప్' తదితర సాఫ్ట్వేర్ను అభివృద్ధిపరు స్తున్న యాజమాన్యం ఉద్యోగులకు శిక్షణ ఇస్తోంది. కొత్తగూడెంలో రూ.2 కోట్లతో కొత్తగా ఏరియా సింగరేణిలో మాత్రం ఈ ఘనతను ఏరియా జీఎం కార్యాలయం తొలిసారి దక్కించుకోనుంది. మరికొద్ది రోజుల్లోనే ఈ కార్యాలయం అందుబాటులోకి రానుంది. కార్యాలయానికి వచ్చే ఉత్తర్వులు, సర్క్యులర్లు, నోట్ఫైల్స్ ఇక్కడి నుంచి ఇతర కార్యాలయాలు, అధికారులకు వెళ్లే ప్రతిపాదనలు, అభ్యర్థనలు వివిధ విభాగాలకు ఇకపై కాగితపు ఫైల్స్ రావు. టేబుల్స్పై దస్త్రాలు కనిపించవు. కేవలం ఆన్లైన్ సాఫ్ట్వేర్లో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతాయి. ఇందుకోసం అధికారులు, సిబ్బంది తహసీల్దార్ తరహాలో డిజిటల్ సంతకాలు వాడతారు.

# కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 23కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా జరుపుకున్నారు.2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలంగా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో,దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఫౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు.కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా



ఎంతో ఉత్సాహంగా గడిపారు.ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను నెమరు వేసుకున్నారు.తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి.ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు.

# స్త్రీ శక్తి జాతీయ పురస్కారం అందుకున్న చీకూరి లీలావతి

మఠంపల్లి, మార్చి 23,(తెలంగాణ పత్రిక) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ వారు స్త్రీ శక్తి జాతీయ పురస్కారాన్ని అందుకున్న సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండలం గోపాలపురం గ్రామం చీకూరి లీలావతి విన్నపం ఒక పోరాటం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు మాట్లాడుతూ సునీత విలియమ్స్ అంతరిక్షంలో 9 నెలలు ఉండి విజయవంతంగా తిరిగి వచ్చినందుకు యావత్ భారతదేశం గర్వించదగ్గ విషయం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి ఎన్నో విజయాలు సాధిస్తారు సర్వేకల్ క్యాన్సర్ రాకుండా ఉండటానికి ఆడపిల్లకి వ్యాక్సిన్ ఇప్పించాలి. 11 సంవత్సరాల ఆడపిల్ల నుండి అవసరానికి అవసరమా ఆర్గానికి ఫ్యాట్స్ ప్రభుత్వం స్కూల్, రేషన్ దుకాణం ద్వారా అందించాలి. పింఛన్ పేరుతో ఇచ్చే ఒంటరి,వితంతు అనే పేరును కూడా తొలగించాలి. మహిళలపై



అత్యాచారాలు జరుగుతూ ఉనవి మార్పు రావాలి. హుజుర్నగర్ జరిగిన అమ్మాయిపై అత్యాచారం చేసిన వ్యక్తులను వెంటనే శిక్ష పడే విధంగా చర్య తీసుకోవాలి.అన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం

## - వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 23 కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. ఆదివారం రోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000



మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామి వారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి-సొంత నిధులతో, ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలంమార్చి 23. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆర్థిక సహాయం అందజేసినారు. ఇటీవల అనారోగ్యం కారణం వలన కొలిచేలిమి గంగమ్మ గారు స్వర్గస్తులయ్యారు, కొలిచేల్మి అంజయ్య యాదయ్య, కుమారులు వాళ్ళ కుటుంబానికి 10 వేల రూపాయలు అందజేసి వారి కుటుంబానికి భరోసా ఆర్థిక సాయము చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు డేగల అంజయ్య యాదవ్, పన్నాల మల్లారెడ్డి, దొడ్డి బిక్షపతి, వంగాల కుమార్, ఈరపాక నర్సింహా, ఈరపాక సుధాకర్, కొలిచేలిమి యాదయ్య, మన్నెం ప్రభాకర్రెడ్డి, వడ్డెబోయిన మీనయ్య, వడ్ల కొండ లాలయ్య, మన్నెం సిద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల మహానాడు నాయకులు




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 23. వలిగొండ : ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాళమహా నాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మాని%శీ%చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు నివాళి అర్పించిన సి.పి.ఎం పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక23:సిపిఎం పార్టీ చిన్నంబావి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజుగురు , సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సభను నిర్వహించుకోవడం జరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి పెద్దమారూరు మాజీ సర్పంచ్ హుస్సేనయ్య పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం ఆంజనేయులు మరియు మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడడం జరిగింది. ఆనాడు బ్రిటిష్ తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా సాయిధ పోరాటాన్ని ఎంచుకుని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తమ ప్రాణాలను త్యాగం చేసి, ఉరి కంభమెక్కిన భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్ ఆశయాల కోసం నేటి యువతరం మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన ఆవశ్యకత నేడు భారతదేశంలో నెలకొని ఉన్నదని భారతదేశ యువతి యువకులకు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు నరసింహ, రంగయ్య, సుశీల, పద్మ, రమాబాయి ,శ్రీనివాసులు, మౌలాలి, అల్లెన్న, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

నస్పూర్ : షెడ్యూల్డు తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్ర త్యేక దృష్టి పెడుతామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో గణపతి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారం తో కలిసి ఎంపీడీవో, పంచాయతీ అధికారులు, జిల్లా సంక్షేమశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో నిర్వహించే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రతిపాదనలు రూపొందించి నివేదికలందించాలని ఆదేశించారు. పల్లెల్లోని విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నా. దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో పాడైపోయిన ఇండ్లను గుర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్యపై నివేదికలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మార్చి 23 (తెలంగాణ పత్రిక): భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఎఫ్ పి ఓ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో భగత్ సింగ్ యూత్ క్లబ్ ఈరోజు నిర్వహించిన భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు యువత కు స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ స్ఫూర్తితో ధర్మ రావు పేటలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ యూత్ క్లబ్ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందిఅన్నారు.. భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఐక్యమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి నన్ను ఎంతగానో ఆకర్షించింది . నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు వీరి అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఎఫ్ పీ ఓ 2020 సంవత్సరం లో మంజూరు చేయడం జరిగింది, 131 మంది సభ్యులతో క్రమశిక్షణతో ఐక్యతతో ఎఫ్ పి ఓ ను అభివృద్ధి చేస్తున్న వీరికి ధాన్యం కొనుగోలు కేంద్రం పిపిసి కేంద్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది, గత 4 సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణ%శీ%గా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించి ఆర్థికంగా నిలబడినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఆధునికమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి , రైతులు సమైక్యంగా అభివృద్ధి చెందాలని స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబడడం మనకు ఎంతో



గర్వకారణం, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఎఫ్ పి ఓ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నాబార్డ్ నుండి నిధులను తీసుకు వచ్చి ఫామ్ మేకనైజేషన్ ,సీడ్స్ ప్లాంటును అందివ్వడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వాలు ఆశించిన మేరకు సహకారం అందించకపోవడంతో కొన్ని సంఘాలు నిర్వీర్యమైనవి, భవిష్యత్తులో వీటిని బలోపేతం చేయాలని సూచించారు. భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం భగత్ సింగ్ యూత్ క్లబ్ నిర్వాహకులను గ్రామస్తులను అభినందించారు.... ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మాంచిన భగత్ సింగ్ యూత్ క్లబ్ కమిటీ వారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఒడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు..

## గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న

# ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు

### వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ విజ్ఞాపన మేరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో సిసి రోడ్లు మరమతులకు నిధులు కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కేసి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మీడియాతో మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ప్రభుత్వం వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో ఉన్న కాలనీ సమస్యలను పట్టించుకోలేదని, సీసీ రోడ్లు కూడా వేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో సిసి రోడ్లు నిధులు తేవడం జరిగిందని, ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నా మని, గ్రామంలోకి బస్సు రావడం జరుగుతుందని అదే బస్సు పాత గ్రామపంచాయతీ వరకు వెళ్లి తిరిగి వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని, ప్రత్యక్ష నాయకుల మాటలు మేము పట్టించుకోమని, గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, గ్రామ శాఖ లక్ష్యమని మీడియాతో గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం మాట్లాడినారు, గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో హ్యాపీ నెస్ పెంచాలి

# భూటాన్ లో భారత్ రాయబారి సుధాకర్ దలైలా

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23(తెలంగాణ పత్రిక): భారత్ భూటాన్ మధ్య గొప్పగా సత్సంబంధాలు కొనసాగుతున్నాయని భూటాన్ ప్రభుత్వ భారత రాయబారి సుధాకర్ దలైలా అన్నారు. ఈనెల 20 న భూటాన్ రాజధాని తీంపు లో జరిగిన ఇంటరనేషనల్ హ్యాపీ నెస్ డే సదస్సుకు హాజరు అయిన భారత బృందం మర్యాద పూర్వకంగా భూటాన్ లోని భారత రాయబారి సుధాకర్ దలైలాను కలిశారు. ఈ సందర్భంగా భారత్, భూటాన్ దేశాల సత్సంబంధాలపై, పలు అంశాలపై చర్చించారు. భూటాన్ భారత రాయబారి సుధాకర్ దలైలా మాట్లాడుతూ ప్రతి మనిషి సంతోషంగా ఉండే విధంగా భూటాన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. భూటాన్ అభివృద్ధి లో భారత్ పాత్ర మరువ లేనిదని అన్నారు. అసోషియేషన్ ఆఫ్ బుద్దిస్టు టూర్ ఆఫరేటర్స్ (ఎ.బి.టి.ఓ) అంతర్జాతీయ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ భారత దేశంలో ని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే బుద్దిస్ట్ పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. భూటాన్ అభివృద్ధి లో భాగంగా పౌర సమాజాన్ని



భాగస్వాములను చేయాలని కోరారు. హ్యాపీ నెస్ ఇండెక్స్ పై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించేలా చూడాలని అన్నారు.

# తెల్లబంగారం.. అన్నింటికీ ఆధారం

హనుమకొండ:ప్రాముఖ్యాన్ని గుర్తించడంతో పాటు పత్తిపై అవగాహన పెంచేందుకు, సాగును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏటా అక్టోబరు 7న ప్రపంచ పత్తి దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పత్తి దినోత్సవం ఉద్దేశం 'కాటన్ ఫర్ గుడ్'. దీనిని ప్రపంచ వాణిజ్య సంస్థ, యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్, ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ సంయుక్తంగా నిర్ణయించారు. ఉమ్మడి వరంగల్‌వ్యాప్తంగా రైతులు పండించే ప్రధాన పంట పత్తి.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 5,13,289 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేయగా.. 4,10,632 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుం దని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అంతర్జాతీయ పత్తి సలహా కమిటీ(ఐసీఏసీ) అంచనా ప్రకారం.. రైతు పండించిన ఓ టన్ను పత్తి అయిదుగురికి ఏడాది పొడువునా ఉపాధి కల్పిస్తోంది. వైద్య రంగం, పశుగ్రాసం, వంటనూనె పరిశ్రమలతో పాటు వస్త్ర పరిశ్రమలకు ఇది ముడిసరకు. వ్యవసాయం, తయారీ, రిటైల్ రంగాల్లో ఉద్యోగాలను సృష్టిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 20 వేల మందికి పైగా పత్తి పరిశ్రమ ఉపాధి కల్పిస్తుంది. రైతులు, కూలీలతో పాటు వ్యాపారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఫిట్టర్లు, ప్రెస్సింగ్, జిన్నింగ్ ఆపరేటర్లు, హమాలీలు, మార్కెటింగ్‌శాఖ, వస్త్ర పరిశ్రమ, తదితర అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఉపాధి లభిస్తోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 55 జిన్నింగ్ మిల్లులుండగా.. ఒక్కో మిల్లులో సుమారు 150 మంది పనిచేస్తూ.. తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్‌లో పండిన పత్తిని వ్యాపారులు వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడి నుంచి స్పిన్నింగ్ చేసిన దూది బేళ్లు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, వియత్నాం, చైనా దేశాలకు ఎగుమతి అవుతుంది. పత్తి నుంచి వేరుచేసిన గింజలను వంట నూనె, పశువుల దాణా తయారీ కోసం హరియాణా, పంజాబ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు వ్యాపారులు ఎగుమతి చేస్తుంటారు. పత్తి అనగానే మనకు తెల్లని దూది మాత్రమే స్ఫురిస్తుంది. ఆ దూదిని రంగురంగుల్లో పండించేందుకు పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. నాగపూర్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్ సంస్థ, దార్వాడలోని అగ్రికల్చరల్ సైన్సెస్ యూనివర్సిటీలకు చెందిన నిపుణులు రంగుల పత్తి వంగడాలను సృష్టించి, ఏడేళ్లుగా వివిధ ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు. సహజసిద్ధంగా పత్తికి రంగు రావడంతో.. అదనంగా పత్తి దారాలకు రంగు నీళ్లలో ముంచాల్సిన అవసరం ఉండదు. దాంతో జల కాలుష్యాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ఆధారిత, అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో ఇక్కడ పండిన దిగుబడులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు రవాణా భారం తగ్గుతుంది. యూరియా సంచుల్లో రైతులు పత్తిని తీసుకురావడం వల్ల తెల్లని ప్లాస్టిక్ వ్యర్థాలు పత్తిలో కలిసిపోతున్నాయి. స్పిన్నింగ్ మిల్లులు అలాంటి పత్తిని తిరస్కరిస్తున్నాయి. ప్రభుత్వం యూరియా బస్తాల రంగును మార్చడం ద్వారా ఈ సమస్య పరిష్కరించవచ్చు.

# తండాలకు మహర్దశ బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు

యాదాద్రి, : జిల్లాలోని తండాలకు మహర్దశ పట్టనుంది. బీటీ రోడ్ల నిర్మా ణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కంకర రోడ్లను బీటీగా మార్చేందుకు నిధులు కేటాయించనున్నారు. ఇన్నాళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని లింకురోడ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. జిల్లాలోని పలు తండాల్లో నేటికీ మట్టి రోడ్ల గుండానే పయనం కొనసాగిస్తున్నారు. గ్రామాలు, తండాల్లో ఎమ్మెల్యేలు పర్యటిస్తున్న సందర్భాల్లోనూ ప్రజలు రోడ్లు బాగుచేయాలని కోరుతున్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యేలు సైతం ఎన్నికల సమయంలో అన్ని గ్రామాలకు రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రుల దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. జిల్లాయంత్రాంగం నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఫార్మేషన్ రోడ్లను బీటీలుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి, నిధులు కూడా మంజూరుచేసింది. ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, టెండర్ల ప్రక్రియలోనే నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ లు రూపొందించిన అంచనాలు దాదాపు రూ.60కోట్లకు పైగానే ఉన్నాయి. గత ప్రభుత్వం బీటీ రోడ్ల ఏర్పాటుకు రూపొందించిన అంచనాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో రూపొందించిన ప్రతిపాదనలు పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో రోడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, తాజాగా అంచనాలు రూపొందించాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం తక్షణం చేపట్టాల్సిన పనులపై దృష్టి కేంద్రీకరించి, ప్రతిపాదనలు ఆయా శాఖలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపాయి. దీంతో స్థానిక ఎమ్మెల్యేల సమన్వయంతో నూతనంగా ప్రతిపాదనలు రూపొందించాయి. హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఫార్మేషన్ రోడ్లను బీటీలుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి, నిధులు కూడా మంజూరుచేసింది. ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, టెండర్ల ప్రక్రియలోనే నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ లు రూపొందించిన 10కోట్లు, సూరపల్లి నుంచి చందుగానితండా వరకు రూ. 3.15కోట్లు, ముగ్దుంపల్లినుంచి రామునిగండ్ల వరకు రూ. 2.45కోట్లు, చిన్నరావు లపల్లినుంచి సీనతండా వరకు రూ. 2.10 కోట్లు మంజూరయ్యాయి.

# నిత్యావసరాల ధరలు తగ్గించాలి:సీపీఐ

బెల్లంపల్లి,:రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి తదితర నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసర ధరలు తగ్గిస్తామని ప్రకటించిన మోదీ ఇప్పుడు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, పూర్ణిమ, లక్ష్మీనారాయణ, ఉపేందర్, చంద్రమాణిక్యం, బాపు, అమృత,సోని, ఐలయ్య, రాంచందర్, రాజం, తిలక్, శ్రీను, ప్రశాంత్, తిరుపతి, మారాలు,వెంకటస్వామి, రాజమౌళి, పాల్గొన్నారు.

# శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో చీరల పంపిణీ



తెలంగాణ పత్రిక మార్చి 23 దండేపల్లి దండేపల్లి శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి లక్షెట్టిపేట్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలంలోని జైతుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన తండాలలో వారికి చీరలు దోవతులు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సమితి అధ్యక్షులు పాటిబండ్ల శ్రీరామమూర్తి ప్రసన్నమ్మ మాజీ సర్పంచ్ లచ్చు పటేల్ ఆకుల రాజేందర్ ఉ పసర్పంచ్ బట్టు రాజయ్య నరేంద్ర ప్రభాకర్ పెట్టెం తిరుపతి నల్మాస్ ధనలక్ష్మి శ్రీనివాస్ కొంజర్ల ప్రసాద్ సౌజన్య రమాదేవి మనీషా పాలకుర్తి లావణ్య శ్రీలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,,

# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి..

### - లిభారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన విప్లవకారుడు భగత్ సింగ్- (ఎవై ఎస్ అఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్



తెలంగాణ పత్రిక - బోథ్ ఆర్ సి 0-అదిలాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో కలెక్టర్ క్యాప్ కార్యాలయం ముందు భగత్ సింగ్ విగ్రహం వద్ద 94 వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున అఖిల భారత యువజన సమాఖ్య (ఎవై ఎస్ అఫ్) నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా (ఎవై ఎస్ అఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు అలాగే ప్రఖ్యాత ఉ ద్యమకారుడు అని, ఈయన 28 సెప్టెంబర్ 1907లో లాయర్ జిల్లా బంగా గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి అనే దంపతులకు జన్మించాడన్నారు. భారత్లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించాడని, యుక్త వయసులోనే సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ తన మూడేళ్ల వయసులో తండ్రితో కలిసి పొలానికి వెళ్లడం జరిగిందని, అక్కడ భగత్ సింగ్ ఆడుకుంటూ చిన్న చిన్న గడ్డిపరకలు నాటేవాడని, దాన్ని చూసి తండ్రి ఎందుకు నాన్న గడ్డిపరకలు నాటుతున్నవని అడిగితే అప్పుడు భగత్ సింగ్ తుపాకులు నాటుతున్న, చెట్లు పెరిగి, చుపాకులు మొలుస్తాయి నాన్న అని సమాధానం చెప్పాడు అన్నారు. అందువలన భగత్ అంటే విప్లవం అని అర్థమని, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని చెప్పారు. అలాగే భారత, బ్రిటన్ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల నుండి విపరీతమైన మద్దతును కూడ కట్టుకున్నాడని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు లాల లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారుల్ని చంపడం వలన భగత్ సింగ్ ను ఉరి శిక్ష విధించడం జరిగిందని, అయినా భగత్ సింగ్ భయపడకుండా ఉరుకోయను ముద్దాడుతూ 23 మార్చి 1931 లో మరణించడం జరిగిందన్నారు. అలాగే భగత్ సింగ్ ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా విద్యార్థి యువత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (ఎవై ఎస్ అఫ్) నాయకులు మెస్రం పవన్, బండారి సాయి కుమార్, మెస్రం సచిన్, ప్రవీణ్, సత్యనారాయణ, అశోక్, భరణి, రవి, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# ధన్నూర్ ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతా బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సి - ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని ధన్నుర్ (బి) గ్రామానికి నాలుగు కోట్ల నిధులు ఐదేళ్లలో సర్వాంగ సుందరంగా ధన్నూర్ గ్రామం ను తీర్చేదంతా ను అలాగే గ్రామ మధ్యలో ఉన్న కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు.గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 8 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టారని త్వరలోనే ఈ గ్రామానికి వచ్చి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు గ్రామానికి కావలసిన అంగన్వాడి కేంద్రాలు, లైబ్రరీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే ఈ గ్రామానికి నాలుగు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ గ్రామం అన్ని రంగాల్లో ముందుందని అందుకే గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యళ్ళ ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రార్, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ చాకలి భూదేవి ఆడేల్లు , రమణారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సుద్ధుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, పాల శంకర్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్





తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సి- మార్చి 23:- ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిదీ లో ఎన్ (ఆర్ఈజీ ఎస్ ) నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 13 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, సినియార్ నాయకులు పాల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగులన్ , విలాస్, అశోక్, స్వామీ, సతీష్, కృష్ణ, నిషంత్, గంగాధర్, పృథివి రాజ్ గ్రామస్తులు గోవర్ధన్, నాగయ్య , లాస్మన్న, ముకేష్, చందు, రమణ, గంగయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పట్టపగలే జోరుగా కలప అక్రమ దందా - ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సి - మార్చి 23:- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ఎల్లమ్మ గూడ గ్రామ సమీపంలో కలప స్మగ్లర్లు పట్టపగలే బైక్ లపైటేకుపడప సైజులను తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్





తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సి - ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిదీ లో ఎన్ (ఆర్ఈజీ ఎస్ ) నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 13 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, సినియార్ నాయకులు పాల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగులన్ , విలాస్, అశోక్, స్వామీ, సతీష్, కృష్ణ, నిషంత్, గంగాధర్, పృథివి రాజ్ గ్రామస్తులు గోవర్ధన్, నాగయ్య , లాస్మన్న, ముకేష్, చందు, రమణ, గంగయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకి మేం పట్టమా...!?

### - ఓట్లు మాత్రమే కావాలి-కానీ మా బతుకులు అవసరం లేదు కదా-జాతీయ అధ్యక్షులు వెంకటేష్ మౌర్య
### - నిర్మల్ జిల్లా వడ్డెర కుల ముఖ్య నాయకుల సమావేశం





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ -పత్రిక-మార్చి 23:- భారతీయ వడ్డెర సమాజ సేవ సంఘం బి.ఒ.ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో టిఎన్జీఓ హాల్ నిర్మల్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ మౌర్య మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఎన్ని మారినా వడ్డెర కులస్తుల బతుకులు మాత్రం మారడం లేదు , వడ్డెర కులస్తులు వివిధ రాష్ట్రాల్లో ఎస్సీలుగా ఎస్టీలుగా డిఎన్టి లు గా ఉన్నారని రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బీసీలలో చేర్చి వడ్డెర కులానికి తీరని అన్యాయం చేశారనీ, ఎన్నో ఏళ్లుగా వడ్డెర కులస్తులు తమ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చలని ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ గత పాలకులు పట్టించుకోలేదని , ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వడ్డెర కులస్తులను ఎస్టీ లో కలపడానికి త్వరలో అసెంబ్లీలో బిల్లు పెడతామని హామీ ఇచ్చారని , తెలంగాణలో కూడా బిల్లు పెట్టించి కేంద్రానికి పంపాలని ప్రతి ఒక్క వడ్డెర బిడ్డ తమ వంతుగా ఉద్యమం చేసి వడ్డెర కుల హక్కును సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు ఏత్తరి మారయ్యా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపంగి ప్రభాకర్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ఒంటిపులి రాము, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల గురవయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి జెరపాటీ నర్సయ్య జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మక్కల గంగాధర్, ఇర్గదిండ్ల ఏళ్ళప్ప, ర్యాపనీ గంగారాం, అలకుంట శ్రీనివాస్, ఆలకుంట లక్మన్, దండుగుల శ్రీనివాస్, ర్యాపని నర్సయ్య, బాజీరావు, తమ్మిషెట్టి శ్రీనివాస్, ర్యపని శంకర్, తెనుగొండ ముత్యం, శివరాత్రి బంగారయ్య, మహేష్, ఇడగొట్టి మోహన్, పసుపుల పద్మారావు, ఈడగొట్టి పోశెట్టి, మరియు వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తక్షణమే భర్తీ చేయాలి-వెన్నెల సతీష్

### - విశ్వసంగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించాలి





నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23:- ఆదివారం కుబీర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా ఉన్న వెన్నెల సతీష్ ఆధ్వర్యంలో కుబీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైరాం రాథోడ్ మరియు ముధోల్ తాలూకా మైనారిటీ సెల్ అధ్యక్షులు జావిద్ ఖాన్ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని భర్తీ చేయాలని తక్షణమే ఈ పదవికి అర్హులైన గత పది సంవత్సరాల నుండి పని చేసినటువంటి కార్యకర్తలకు ఈ పదవి ఇవ్వాలని రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం మరియు దిష్టిబొమ్మ దహనం చేసిన వారికి ఈ పదవి ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకొని అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఈ ప్రెస్ మీట్ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే సంక్షేమ పథకాలలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి జరుగుతుంది కావున కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గత 15 సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడుతున్న వెన్నెల సతీష్ కి ఇవ్వాలని మంత్రి సితక్కకి మరియు రేవంత్ రెడ్డికి మరియు మీనాక్షి నటరాజాన్ మేడంకి విన్నవించడం జరిగింది. కాబట్టి దయచేసి వెంటనే ఈ చైర్మన్ పదవిని భర్తీ చేయగలరని, చేస్తారని మరియు పాత కార్యకర్తలకే కష్టపడ్డ కార్యకర్తలకు ఇస్తారని మా యొక్క నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయరామ్ రాథోడ్ అలాగే ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెన్నెల సతీష్ ముధోల్ తాలూకా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ జావిద్ ఖాన్ ముధోల్ తాలూకా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సూర్యావంశీ విలాస్ యం.ఆర్.పి.ఎస్. మరియు అన్నభావ్ కమిటీ జిల్లా అధ్యక్షులు దిగంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు...




నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 23 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సోమవారం అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన లోకేశ్వరం మండలంలోని ఆశ వర్కర్లను స్థానిక ఎస్ఐ జి అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నాం అంటూ చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఇలా ఆశా వర్కర్లకు అన్యాయం చేయడం సరికాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఆశ వర్కర్లను ఇలా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం సమంజసం కాదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. పనికి తగ్గ సమాన వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# 61 లక్షల రూ.ల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మార్చి 23:– బోథ్, సొనల మండలాలకు 61 లక్షలతో సిసి రోడ్లు పనులు మంజూరు చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్ అట్టి పనులను ఈరోజు సొనల మండలంలోని పార్డి (బి) గ్రామపంచాయతీ పరిధిలో 3లక్షల సీసీ రోడ్డు పనులను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ తోడుస్సం బండు, సార్ మేడి తొడుసం లక్ష్మణ్, ఆత్రం గంగారం, కారోబార్ కైలాస్, జుగునాక్ జాంగు పటేల్ , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మండలానికి అంతటి నిధులను మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.

# భగత్ సింగ్ త్యాగం విద్యార్థులకు మార్గదర్శకం

**- భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన విప్లవకారుడు భగత్ సింగ్**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్ సి –మార్చి 23:– అదిలాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో కలెక్టర్ క్యాప్ కార్యాలయం ముందు భగత్ సింగ్ విగ్రహం వద్ద 94 వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు అఖిల భారత యువజన సమాఖ్య (ఎవై ఎస్ అఫ్) నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా (ఎవై ఎస్ అఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు అలాగే ప్రఖ్యాత ఉద్యమకారుడు అని, ఈయన 28 సెప్టెంబర్ 1907లో లాయర్ జిల్లా బంగా గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి అనే దంపతులకు జన్మించాడన్నారు. భారత్లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించాడని, యుక్త వయసులోనే సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ తన మూడేళ్ల వయసులో తండ్రితో కలిసి పొలానికి వెళ్లడం జరిగిందని, అక్కడ భగత్ సింగ్ ఆడుకుంటూ చిన్న చిన్న గడ్డిపరకలు నాటేవాడని, దాన్ని చూసి తండ్రి ఎందుకు నాన్న గడ్డిపరకలు నాటుతున్నవని అడిగితే అప్పుడు భగత్ సింగ్ తుపాకులు నాటుతున్న, చెట్లు పెరిగి, చుపాకులు మొలుస్తాయి నాన్న అని సమాధానం చెప్పాడు అన్నారు. అందువలన భగత్ అంటే విప్లవం అని అర్థమని, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని చెప్పారు. అలాగే భారత, బ్రిటన్ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల నుండి విపరీతమైన మద్దతును కూడ కట్టుకున్నాడని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు లాలలజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారుల్ని చంపడం వలన భగత్ సింగ్ ను ఉరి శిక్ష విధించడం జరిగిందని, అయినా భగత్ సింగ్ భయపడకుండా ఉరుకోయను ముద్దాడుతూ 23 మార్చి 1931 లో మరణించడం జరిగిందన్నారు. అలాగే భగత్ సింగ్ ఆశయాలను,



ఆలోచనలను స్ఫూర్తిగా విద్యార్థి యువత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (ఎవై ఎస్ అఫ్) నాయకులు మెస్రం పవన్, బండారి సాయి కుమార్, మెస్రం సచిన్, ప్రవీణ్, సత్యనారాయణ, అశోక్, భరణి, రవి, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# దన్నూర్ ని ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతా

**- ప్రజా పాలనలో ధన్నూర్ (బి) గ్రామానికి నాలుగు కోట్ల నిధులు**

**- ఐదేళ్లలో సర్వాంగ సుందరంగా ధన్నూర్ గ్రామం**

**- గ్రామ మధ్యలో ఉన్న కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మార్చి 24:– ధన్నూర్ బి గ్రామాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 8 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి



శాఖ మంత్రి సీతక్క ఈ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టారని త్వరలోనే ఈ గ్రామానికి వచ్చి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు గ్రామానికి కావలసిన అంగన్వాడి కేంద్రాలు, లైబ్రరీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే ఈ గ్రామానికి నాలుగు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ గ్రామం అన్ని రంగాల్లో ముందుందని అందుకే గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యళ్ళ ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రార్, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ చాకలి భూదేవి ఆడేల్లు , రమణారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, పాల శంకర్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# జిల్లా మానవ హక్కుల సహాయక సంఘం అధ్యక్షుడిగా-శ్రీకాంత్ రెడ్డి



ఎల్లారెడ్డి, మార్చ్ 23(తెలంగాణ పత్రిక):కామారెడ్డి జిల్లా మానవ హక్కుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్,కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సలీం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రజల హక్కుల కొరకు నిరంతరం పాటుపడతానని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది

**- నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్ సి–మార్చి 23:– ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణాలకు, నగరాలకు గ్రామాలే పట్టుకొమ్మలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 4.కోట్ల 39 లక్షల ఉపాధిహామీ నిధులను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**- ఈ నిధులు ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు అవసరమవుతాయి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23:– ఆదివారం భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ముధోల్ తాలూకా లోని 7 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం మండలాల అబివృద్ధి కొరకు 4.కోట్ల 39లక్షల రూపాయలు నిధులు మంజూరు చెయ్యడం జరిగింది. అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చేంద్రే మాట్లాడారు. గ్రామాలలో అబివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మరియు అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి మరియు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ కి మండలాల అధ్యక్షులు నాయకులు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మండలం అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మరియు ముధోల్ మండలం



అధ్యక్షులు గంగారెడ్డి మరియు బాసర మండల సీనియర్ నాయకుడు జంగం రమేష్ మరియు అష్ట శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగంగా మద్యపానం నిషేధం

**- దండేపల్లి ఎస్సై హెచ్చరిక**

**- గంజాయి సమాచారం ఇస్తే బహుమతి**

తెలంగాణ పత్రిక మార్చి 23 దండేపల్లి దండేపల్లి మండల గ్రామాలలో బహిరంగంగా మద్యం మరియు గంజాయి సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దండేపల్లి ఎస్సై తహసనొద్దిన్ హెచ్చరించారు ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నియమాలు పాటించని




వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గంజాయి మత్తుకు ఎక్కువ శాతం విద్యార్థులు యువకులే బానిసలవుతున్నారని తెలిపారు.పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు నిఘా పెట్టాలని కోరారు గంజాయి అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు గంజాయి సమాచారం అందించిన వారికి తగిన పారితోషకం మరియు పేరు గోపియంగా ఉంచుతామని దండేపల్లి ఎస్సై తెలిపారు,,

# విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి,మార్చ్ 23(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవాధ్యక్షులుగా వడ్ల రాజేందర్,అధ్యక్షులుగా వడ్ల మురళి,ప్రధాన కార్యదర్శిగా వడ్ల లింగం,కోశాధికారిగా వంగాల రవి,ఉపాధ్యక్షులుగా వడ్ల శ్రీనివాస్, వడ్ల మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే పాత కార్యవర్గ సభ్యులను సంఘ అభివృద్ధి కోసం పని చేసినందుకుగాను సన్మానించడం జరిగింది.నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉప్పల శ్రీనివాస్,వంగాల గంగాధర్,వడ్ల బాలరాజ్,వంగల గంగాకిషన్,వడ్ల




వెంకటేష్ వడ్ల రాజమహేందర్,బాలచంద్రం,వడ్ల నర్సింలు,ఎర్రోజు ఉమాశేఖర్,భాస్కర్,వేణు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది తీరం ఇక ఆహ్లాదకరం

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



రామగుండం/ గోదావరిఖని:మార్చి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) సింగరేణి రామగుండం ఏరియా–1 ఆధ్వర్యంలో గోదావరిఖని గోదావరి నది తీరాన ఉన్న సమ్మక్క సారలమ్మ గుడి వద్ద ఈకో పార్క్ రోడ్లు షర్ట్స్ టాయిలెట్స్ సైడ్ బాల్స్ స్నాన ఘట్టాలు పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులను సింగరేణి ద్వారా సుమారు 3 కోట్ల విలువైన పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రారంభించడం జరిగింది మరియు 98 లక్షలతో జీడికే ఓసి 5 పక్కన ఉన్న కబురుస్తాన్లో పలు మౌలిక సదుపాయాల పనులను ఈరోజు ప్రారంభించడం జరిగింది .

# భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం...

**-ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

మంచాల మార్చ్ 23 (తెలంగాణ పత్రిక):–భారత స్వాత్రంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దాస్య శృంఖలాలను విముక్తి చేయడానికి ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన వీరుడని చిరునవ్వుతో ఉరికంభం ఎక్కి తనను చంపినా తన ఆశయాలను చంపలేరు అంటూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ మరణించాడని అన్నారు.అలాంటి పోరాట యోధుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్,మాజీ మంచాల మండలం అధ్యక్షులు ముచ్చర్ల వెంకటేష్,గ్రామ కార్యదర్శి రమేష్ ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ వేదిరే రమణారెడ్డి,మార సురేష్,మాజివార్డు సభ్యులు సురేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,వాస్పరి కుమార్,గాలిబ్ భాయ్,ఇమ్రాన్,జక్కుల యాదగిరి,కోరే శ్రీను,మోహన్ రెడ్డి,లాలగారి గణేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు



మంకు ప్రవీణ్,రైనా ముదిరాజ్,దూసరి రాజు,అశు,ఆర్ల శ్రీకాంత్,వెంకటేష్,తిమ్మగల్ల గౌతమ్,జంగయ్య,ప్రభాకర్ లింగస్వామి,రాజు,మధు,గ్రామ పెద్దలు కృష్ణయ్య,పాండు,పుల్లారెడ్డి,యాదయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు